


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకు సిట్ నివేదిక

5

# గ్లోబల్ టూరిస్ట్ డెస్టినేషన్‌గా ఏపీ



- గేమ్ చేంజర్ గుర్తించే పారిశ్రామిక హెూదా
- ఇజాలన్నింటిలో టూరిజమే అత్యంత కీలకం
- పర్యాటక రంగంలోనే ఎక్కువ ఉద్యోగావకాశాలు
- పర్యాటక శాఖ సలహాదారుగా యోగా గురు రామ్‌దేవ్
- జీఎఫ్‌ఎస్టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో చంద్రబాబు స్పష్టం
- టూరిజం క్యారవాన్‌లను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- సీఎం సమక్షంలో రూ.10,329 కోట్లమేరకు 82 ఒప్పందాలు కుదుర్చుకున్న ఏపీటీడీసీ

2




## శాంతి భద్రతలుంటేనే..

## పెట్టుబడులు, అభివృద్ధి

- ఏఐ సాయంతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి
- వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే
- ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025లో సీఎం ఉద్ఘాటన

- వివరాలు 4 లో..



## అభివృద్ధిలో ఎంఎస్‌ఎంఈలే వెన్నెముక

- సాంకేతికత, అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- జిల్లాల్లో ఎంఎస్‌ఎంఈ సపోర్ట్ సర్వీసులు
- ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు
- ఎంఎస్‌ఎంఈ దినోత్సవంలో మంత్రి కొండపల్లి
- తొమ్మిది కంపెనీలతో అవగాహన ఒప్పందాలు

- వివరాలు 6 లో..

## విద్యుత్ ఛార్జీల పెంపు ఆలోచన లేదు

- వచ్చే ఎన్నికల నాటికి తగ్గింపే లక్ష్యం
- నెంబర్‌వన్ శిక్షణ కేంద్రంగా ఈసీబీసీ
- నాణ్యమైన గ్రీన్ ఎనర్జీ అందిస్తాం
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఎనర్జీ కన్జర్వేషన్ భవనం ప్రారంభం

7





## ఎన్నాళ్లని అదే ధోరణి

- వైసీపీపై అసహనం వ్యక్తం చేసిన లోకేశ్

- వివరాలు 5 లో..

## జ్యోతిక్షేత్రానికి ఆర్టీసీ పునరుద్ధరణ

- అధికారులను సమన్వయపర్చి సమస్య పరిష్కరించిన లోకేష్

- వివరాలు 5 లో..

## పేదలకు సకల సౌకర్యాలతో పక్కా ఇళ్లు

- త్వరగా పెండింగ్ పనులు పూర్తిచేస్తాం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- విశాఖ, అనకాపల్లిలో లేఅవుట్ల పరిశీలన

8



## క్రీడాభివృద్ధికి కూటమి కృషి

- అమరావతిలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ
- స్పోర్ట్స్ అథారిటీకి ఏపీ క్రికెట్ అసోసియేషన్ సహకారం
- మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో 421ఉద్యోగాలు
- శాప్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారంలో రాంప్రసాద్ రెడ్డి, కేశినేని చిన్ని

- వివరాలు 9 లో..

చైతన్యరథం

# గ్లోబల్ టూరిస్ట్ డెస్టినేషన్‌గా ఏపీ

- గేమ్ ఛేంజర్ గుర్తించే పారిశ్రామిక హెూదా
- ఇజాలన్నింటిలో టూరిజమే అత్యంత కీలకం
- పర్యాటక రంగంలోనే ఎక్కువ ఉద్యోగావకాశాలు
- పర్యాటక శాఖ సలహాదారుగా యోగా గురు రామ్‌దేవ్
- జీఎఫ్ఎస్టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో చంద్రబాబు స్పష్టం
- టూరిజం క్యారవాన్‌లను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- సీఎం సమక్షంలో రూ.10,329 కోట్లమేరకు 82 ఒప్పందాలు కుదుర్చుకున్న ఏపీటీడీసీ




అమరావతి (చైతన్య రథం): గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గేమ్ ఛేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా ఇచ్చామని స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హెూటల్లో జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్సఫర్మేషన్ (జీఎఫ్ఎస్టీ) టూరిజం కాన్‌క్లేవ్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్ని ఇజాలకంటే టూరిజమే మిన్న అని దశాబ్దాల కిందటే తాను చెప్పిన మాట నిజమవుతోందని ముఖ్యమంత్రి అన్నారు.

భవిష్యత్ అంతా పర్యాటక రంగానిదేనన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం ద్వారానే పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఆస్కారముందని స్పష్టం చేశారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం పెట్టుబడులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాం. హెల్త్, వెల్త్, హ్యాపీ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐటీ, ఉత్పత్తి పరిశ్రమలు, వ్యవసాయంకంటే ఎక్కువమందికి పర్యాటక రంగం ఉద్యోగాలు కల్పిస్తుంది. పర్యాటక రంగం 20 శాతం వృద్ధి నమోదు చేస్తుంది. ఏపీలో భక్తుల్ని, పర్యాటకుల్ని ఆకట్టుకునేలా కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆలయముంది. శ్రీశైలంతోపాటు మరో 10 ప్రముఖ దేవాలయాలు పర్యాటక సర్క్యూట్‌లో ఉన్నాయి. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, అద్భుతమైన బీచ్‌లు, పురాతత్వ ఆనవాళ్లు కలిగిన ప్రదేశాలు, వెయ్యి కిలోమీటర్ల బీచ్ లైన్, కోనసీమ, హార్సిలీ హిల్స్ ఇలా వేర్వేరు అంశాలు ఏపీకి ఆకర్షణలు. ప్రస్తుతం అఖండ గోదావరి ప్రాజెక్టు చేపడుతున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు

ప్రస్తుతం ఏపీలో అత్యుత్తమ పర్యాటక విధానం అమలవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు కార్యాచరణ చేపట్టామన్నారు. అనుమతుల విషయంలో ఒక్క గంట కూడా వృథాకాకుండా అనుమతులు ఇస్తామని ప్రకటించారు. "రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. పర్యాటక రంగంలో ఏపీ నెంబర్-1 కావాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. దేశానికి టూరిజం మోడల్‌గా ఏపీ మారాలి. అనుమతులు రియల్ టైమ్‌లో లభించేలా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' బిజినెస్ అమలు చేస్తున్నాం. ఏపీలో ఎలాంటి అవినీతీ లేదు, పారదర్శకత, జవాబుదారీతనమే ఉంది. ప్రస్తుతం ఏపీలో 3 వేల హెూటల్ గదులు అందుబాటులో ఉన్నాయి. వచ్చే నాలుగేళ్లలో వీటిని 15 వేలకు పెరిగేలా చేస్తున్నాం.

ఈ రంగంలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తాం. ఏపీలో 21 టెంపుల్ సర్క్యూట్లు, 2 బుద్ధిస్ట్ సర్క్యూట్లు, 25 థీమాటిక్ సర్క్యూట్లు ఉన్నాయి. బ్రిటీష్ వారు రవాణా కోసం తవ్వించిన బకింగ్ హామ్ కాలువలాంటి వాటిని కూడా పర్యాటకానికి వినియోగిస్తాం. శ్రీశైలంనుంచి బెంగుళూరు, హైదరాబాద్, చెన్నైలకు కూడా హెలీ టూరిజం ప్రారంభిస్తా"మని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడుల ద్వారా సంపద సృష్టిస్తేనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని.. తర్వాతే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఐటీ లాగే పర్యాటకాన్నీ ప్రమోట్ చేస్తున్నాం

మూడు దశాబ్దాల క్రితం ఐటీని ప్రోత్సహించినట్టే ఇప్పుడు పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ సమయంలో ఎవరూ హర్షించకున్నా.. ఇప్పుడు ఆ ఫలాలను అందిపుచ్చుకుంటున్నారని అన్నారు. "పాతికేళ్ల క్రితం ప్రతి కుటుంబంలో ఒక ఐటీ ప్రొఫెషనల్ ఉండాలని పిలుపునిచ్చా. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఐటీ నిపుణులు మన తెలుగువాళ్లే ఉన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ నినాదం ఇప్పుడు ఇస్తున్నాం. త్వరలోనే ఈ లక్ష్యం నెరవేరుతుంది. ఇప్పుడు అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. దీంతోపాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత కూడా విస్తృతంగా అమలు చేయబోతున్నాం. వేర్వేరు మార్గాల ద్వారా వచ్చే డేటాను వీటితో విశ్లేషించి పాలనలో మంచి నిర్ణయాలు తీసుకోవచ్చు. ప్రభుత్వం అందించే 703 పౌరసేవల్లో ప్రస్తుతం 500కు పైగా సేవలు వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 తర్వాత అన్ని పౌర సేవలూ వాట్సాప్ ద్వారానే అందుతాయి.

ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. అనుమతులూ వాట్సాప్ ద్వారానే అందుకోవచ్చు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యం కల్పించాలని నిర్ణయించాం. విశాఖ, అమరావతి, రాజమహేంద్రవరం, తిరుపతి, అనంతపురంలో ఆర్టీఐహెచ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్‌లో నా విజన్‌ను విశ్వసించి పెట్టుబడులు పెట్టినవారు సంపదను ఆర్జించారు. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇప్పుడే పెట్టుబడులు పెట్టండి. ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. జీరో పావర్టీ లక్ష్యంగా పీ-4 విధానాన్ని

- (మిగతా వివరాలు 3లో)





చైతన్యరథం




# గ్లోబల్ టూరిస్ట్ డెస్టినేషన్‌గా ఏపీ

*(మొదటి పేజీ తరువాయి)*

అమలు చేస్తున్నామని .. సంపన్నులు, పేదల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేలా కార్యాచరణ చేపట్టినట్టు చంద్రబాబు వెల్లడించారు.

## పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్

యోగాలో ప్రజల్ని ప్రభావితం చేసినట్టే ఏపీ పర్యాటకాన్నీ బ్రాండింగ్ చేయాలని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. పర్యాటకం వెల్‌నెస్ కేంద్రాలకు బాబా రామ్‌దేవ్ సలహాదారుగా సేవలు అందించాలన్నారు. పతంజలి సంస్థను అగ్రస్థానానికి చేర్చినట్టే.. ఏపీ పర్యాటకరంగాన్ని మార్కెటింగ్ చేయాలని సూచించారు. "బాబా రామ్‌దేవ్ ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులు తేవటంలో కృషి చేయాలి. ప్రధాని మోదీ కోరిన మేరకు విశాఖలో 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహించి.. గిన్నీస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. అంతకుముందు నెల రోజులపాటు రాష్ట్రంలో యోగా కార్యక్రమాలు చేపట్టాం. 3 లక్షలమందికి పైగా ఒకేచోట యోగా చేయించి రికార్డు సృష్టించాం. ఏపీలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటైతే, యోగా, ఆయుర్వేద, నేచురోపతి అందుబాటులో ఉంటుంది. మదనపల్లిలో ఏర్పాటు చేసే వెల్‌నెస్ సెంటర్‌ను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి. మౌలికసదుపాయాలు కల్పించి ఎక్కువమంది పర్యాటకులు వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం. ప్రస్తుతం ఏపీ ప్రకృతి వ్యవసాయంలో మొదటిస్థానంలో ఉంది. ఆర్గానిక్ ఉత్పత్తుల సర్టిఫికేషన్ కోసం కూడా వెళ్తున్నాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## చంద్రబాబు దార్శనిక నేత: బాబా రామ్‌దేవ్

దేశంలో చంద్రబాబుకంటే దార్శనికత కలిగిన నేత.. ప్రజాహితం కోరే నాయకుడు ఎవరూ లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ వ్యాఖ్యానించారు. క్రియేటివిటీ, ప్రొడక్టివిటీ, ప్రొఫెషనలిజం, ఎఫీషియన్సీలాంటి అంశాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అన్నారు. చంద్రబాబు తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరమంటూ బాబా రామ్‌దేవ్ ప్రశంసించారు. ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేసినంత విజన్ మరెవరూ చేయటం లేదన్నారు. అందరికంటే వేగంగా, ముందుగానే ఆలోచిస్తూ చంద్రబాబు తన బయోలాజికల్ వయస్సును రివర్స్ చేశారన్నారు. పారిస్, స్విట్జర్లాండ్, టర్కీలాంటి దేశాలకు పర్యాటకం కోసం వెళ్తున్న ప్రజలు ఏపీలో ఉన్న పర్యాటక ప్రాంతాలను కూడా గుర్తించాలన్నారు. ఏపీ పర్యాటక రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని రామ్‌దేవ్ అన్నారు. పతంజలి సంస్థ హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ ప్రమాణాలతో వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. అలాగే దిండిలాంటి ప్రాంతాల్లో వెడ్డింగ్ క్రూయిజ్ బోట్‌లాంటి ప్రాజెక్టు చేపట్టేందుకు ఆసక్తి కనపరుస్తోందన్నారు. భారతీయ సంప్రదాయ వివాహాలు అక్కడ జరిపించేలా డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టు చేపడతామన్నారు. ప్రభుత్వం అనుమతిస్తే ఏపీ పర్యాటకానికి తాను ప్రచారం చేస్తానని వెల్లడించారు. కార్యక్రమం అనంతరం హరిద్వార్‌నుంచి తెచ్చిన పవిత్ర గంగా జలాన్ని సీఎం చంద్రబాబుకు బాబారామ్ దేవ్ అందజేశారు. జీఎఫ్ఎస్టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో భాగంగా వివిధ పర్యాటక ప్రాజెక్టుల ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగాయి. 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ.10,329 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థతో ఆయా సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. అనంతరం టూరిజం బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల కేలండర్‌ను బాబా రామ్‌దేవ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు హోటల్ గదులుగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు.













చైతన్యరథం

# శాంతి భద్రతలుంటేనే.. పెట్టుబడులు, అభివృద్ధి

- ఏఐ సాయంతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి
- వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే
- ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025లో సీఎం ఉద్ఘాటన




గుంటూరు (చైతన్య రథం): టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్‌ని నేరరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసులకు పిలుపు నిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏఐ ఫర్ ఏపీ పోలీస్–హ్యాకథాన్ 2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి.. వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై హ్యాకథాన్ నిర్వహించింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. హ్యాకథాన్‌లో పాల్గొన్న 160కి పైగా టీములతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు.. పనితీరును ఏవిధంగా మెరుగుపరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.

## వివేకా హత్య కేసు... గూగుల్ టేకౌవుట్

“రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు నియంత్రణలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడూ శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చా”నని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయాలి. గతంలోలా కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్ధతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్తచరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్‌వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యుండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లా పర్యటనలో ఏంజరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పద”ని సీఎం స్పష్టం చేశారు.

## యువత సైతం టెక్నాలజీ బాటపట్టాలి

ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతికత అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాక్‌థాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. “వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు.. పాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను.. సీసీ టీవీ కెమెరాలు అన్నిచోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే.. ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తామంటే కుదరదు.. తాటతీస్తాం. ఆడబిడ్డలను అల్లరి చేస్తాం.. అత్యాచారాలను చేస్తామంటే ఉపేక్షించే పరిస్థితి ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర హెచ్చరిక చేశారు. ఏఐ లేనప్పుడే కంట్రోల్ చేశాం. ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే.. ప్రభుత్వం ఏంచేయాలో అది చేసి చూపిస్తుందని హెచ్చరించారు. యువత టెక్నాలజీతో లబ్ధి పొందాలని పిలుపునిస్తూ.. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ.. ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ.. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అనేవిధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది” అని ముఖ్యమంత్రి ఉద్బోదించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్‌గుప్తా పాల్గొన్నారు.








## పోలీస్ ఏఐ హ్యాకథాన్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

గుంటూరు, చైతన్యరథం: గుంటూరులోని ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు ఏఐ హ్యాకథాన్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. పోలీసుశాఖలో కృత్రిమమేధ వినియోగంపై మూడు రోజులపాటు హ్యాకథాన్ కొనసాగనుంది. తొలుత అమరావతి నుంచి హెలికాప్టర్లో గుంటూరు చేరుకొన్న చంద్రబాబుకు.. కొత్తపాలెంలోని జిందాల్ ఫ్యాక్టరీ వద్ద గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.









# జిందాల్ ప్లాంటు పరిశీలించిన సీఎం

యడ్లపాడు (చైతన్య రథం): పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొత్తపాలెంలోని జిందాల్ ప్లాంటును సీఎం చంద్రబాబు శుక్రవారం సందర్శించారు. గుంటూరులో ఏఐ హ్యాకథాన్ కార్యక్రమం అనంతరం ఆయన చెత్తనుంచి విద్యుదుత్పత్తి చేసే జిందాల్ ప్లాంటుకు వచ్చారు. విజయవాడ, గుంటూరు నగరపాలికలతోపాటు మరో 10 మున్సిపాలిటీలనుంచి నిత్యం 1400 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను సేకరించి ఇక్కడికి చేరుస్తున్నారు. ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుదుత్పత్తికి సంబంధించిన వివరాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు. తరలిస్తున్న చెత్త, తయారవుతున్న విద్యుత్, దాన్ని ఎలా వినియోగిస్తున్నారనే వివరాలు సీఎం అడిగి తెలుసుకున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం హయాంలో ఈ ప్లాంటుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ప్లాంట్ అందుబాటులోకి వచ్చి విద్యుదుత్పత్తి చేస్తోంది. రాష్ట్రంలో మరో 6చోట్ల ఈ తరహా ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జిందాల్ ప్లాంట్‌కంటే మెరుగ్గా మిగతా వాటిని ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పురపాలక మంత్రి నారాయణ, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఎన్నాళ్లని అదే ధోరణి

**- వైసీపీపై అసహనం వ్యక్తం చేసిన లోకేశ్**

అమరావతి (చైతన్య రథం): భూమికంటే ఎక్కువ భారాన్ని మోసేది మహిళ! విద్యార్థి దశనుండే మహిళల్ని గౌరవించేలా ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించి సమాజంలో మార్పు తీసుకురావాలని నేను ప్రయత్నం చేస్తున్నాను' అంటూ ఐటీ విద్యా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పదేపదే మహిళల్ని అవమానపర్చేలా ప్రవర్తిస్తున్న వైసీపీలపై అసహనం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'వైసీపీ నాయకులు ప్రతినిత్యం మహిళల్ని అవమానపరిచేలా మాట్లాడటం తీవ్ర వేదనకు గురిచేస్తుంది. తల్లిని, చెల్లిని మెడపట్టి ఇంటినుండి బయటకు గెంటేసిన జగన్ మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకున్నారో ఏమో, ఎన్నిసార్లు మహిళలను అవమానించొద్దని చెప్పినా వారిలో ఎటువంటి మార్పూ కనిపించడం లేదు. మహిళల్ని కించపరిచేలా మాట్లాడుతున్న వైసీపీ నేతల అహంకారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇప్పటికైనా వారిలో మార్పు రావాలని కోరుకుంటున్నాను. మహిళల్ని గౌరవించడంతో పాటు పిల్లల్లో నైతిక విలువలు పెరిగేలా చాగంటి కోటేశ్వరరావు రూపొందించిన నైతిక విలువల పుస్తకాలు వైసీపీ నాయకులూ చదువుకోవాలని కోరుతున్నాను' అంటూ పోస్టులో పేర్కొన్నారు.



### రైతు ఫిర్యాదుపై స్పందించిన మంత్రి లోకేశ్

గుంటూరు (చైతన్య రథం): 2021లో మిరప పంట సాగు చేసి నష్టపోయిన తనకు బీమా రాలేదంటూ ఓ రైతు చేసిన ఫిర్యాదుపై మంత్రి లోకేశ్ స్పందించారు. తక్షణమే ఆ అంశాన్ని పరిశీలించాలన్న మంత్రి ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ విచారణ చేపట్టారు. అనంతపురం జిల్లా చాబాలలో గత ప్రభుత్వం కొంతమంది రైతులకు మాత్రమే పంటల బీమా ఇచ్చి తనకు ఇవ్వలేదని రిజిస్టర్ పోస్టు ద్వారా మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి క్షేత్రస్థాయిలో విచారించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఆయన సూచన మేరకు బాధిత రైతు ఇంటికి వెళ్లిన అధికారులు విచారణ చేపట్టారు.

## జ్యోతిక్షేత్రానికి ఆర్టీసీ పునరుద్ధరణ

**అధికారులను సమన్వయపర్చి సమస్య పరిష్కరించిన లోకేష్**

అమరావతి (చైతన్య రథం): కడప జిల్లా కాశీనాయన జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిపివేయడంపై స్పందించిన విద్యా, ఐటి మంత్రి నారా లోకేష్ తక్షణమే సంబంధిత శాఖల మంత్రులు, అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అటవీ, ఆర్టీసీ శాఖలను సమన్వయపర్చి.. ప్రజల సౌకర్యార్థం శుక్రవారం మధ్యాహ్నం నుంచే ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఆదేశించారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ గతంలో అక్కడి అన్నదాన సత్రాలను వ్యక్తిగత వ్యయంతో పునర్నిర్మించి సేవలను లోకేష్ పునరుద్ధరించడం తెలిసిందే. భక్తుల మనోభావాలు, ప్రయాణ సౌకర్యాల విషయంలో ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.



## అభివృద్ధి టీడీపీ ఎజెండా
## విధ్వంసం వైసీపీ ఎజెండా



- **కొండపి సెగ్మెంట్ అభివృద్ధి అంతా టీడీపీ హయాంలోనే**
- **నర్సింగోలులో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన మంత్రి డోలా**

ప్రకాశం/ జరుగుమల్లి (చైతన్య రథం): అభివృద్ధి టీడీపీ ఎజెండా అయితే.. విధ్వంసమే వైసీపీ ఎజెండా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో నూతన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కొండపి నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి అంతా టీడీపీ పాలన లోనేనన్నారు. ఈ గ్రామంలో దామచర్ల ఆంజనేయులు తారు రోడ్డు వేస్తే.. వైసీపీ కార్య కర్తలు ఆ రోడ్డును తవ్వేశారు. ఇంతకంటే హేయ మైన చర్య మరొకటి లేదు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం. ఫించన్లు పెంచాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. రప్పా రప్పా నరుకుతామన్న వైసీపీ కార్యకర్తల వ్యాఖ్యలను జగన్ సమర్థించడం సిగ్గుచేటు. అమరావతి మహిళల్ని అసభ్యకరంగా మాట్లాడిన వారిని జగన్ వెనకేసుకొచ్చారు. వైసీపీని ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా జగన్‌కి బుద్ధి రాలేదని మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హంతకుడికి మరణశిక్ష

**విశాఖ న్యాయస్థానం సంచలన తీర్పు**

పెందుర్తి (చైతన్య రథం): ఆరుగురిని నరికి చంపిన అప్పలరాజుకు విశాఖ న్యాయస్థానం మరణశిక్ష విధించింది. 2021 ఏప్రిల్ 15న విశాఖ జిల్లా పెందుర్తి మండలం జుత్తాడలో చిన్నారి సహా ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని అప్పలరాజు హతమార్చాడు. జుత్తాడలోని బత్తిన, బొమ్మిడి కుటుంబాల మధ్య వివాదాలున్నాయి. ఈ క్రమంలో బొమ్మిడి కుటుంబం ఇంట్లోకి చొరబడిన అప్పలరాజు ఆరుగురిపై కత్తితో దాడి చేశాడు. దొరికిన వారిని దొరికినట్టు నరికిపారేశాడు.

హంతకుడు కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన బొమ్మిడి రమణ (63), ఉషారాణి (35), అల్లూరి రమాదేవి (53), నక్కెళ్ల అరుణ (37), బొమ్మిడి ఉదయ్ (2), ఉర్విష (6 నెలలు) ఘటనా స్థలిలోనే మృతి చెందారు. ఘటన తర్వాత నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు కోర్టుకు సాక్ష్యాధారాలు సమర్పించడంతో నిందితుడికి మరణ శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకు సిట్ నివేదిక

తిరుమల (చైతన్య రథం): తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక సమర్పించింది. దర్యాప్తులో బయటపడి పడిన అంశాలతో రెండ్రోజుల క్రితం సీల్డ్ కవర్లో సర్వోన్నత న్యాయస్థానానికి నివేదిక ఇచ్చింది. వివిధ కోర్టుల్లో నిందితులు వేసిన పిటిషన్ల వివరాలు, విచారణ పురోగతిని సిట్ నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. దర్యాప్తునకు నిందితులు కల్పిస్తున్న అడ్డంకులు, సాక్షులకు నిందితుల బెదిరింపులను కూడా నివేదికలో పొందుపర్చినట్టు తెలుస్తోంది.

# అభివృద్ధిలో ఎంఎస్‌ఎంఈలే వెన్నెముక

- సాంకేతికత, అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- జిల్లాల్లో ఎంఎస్‌ఎంఈ సపోర్ట్ సర్వీసులు
- ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు
- ఎంఎస్‌ఎంఈ దినోత్సవంలో మంత్రి కొండపల్లి
- తొమ్మిది కంపెనీలతో అవగాహన ఒప్పందాలు




తిరుపతి(చైతన్యరథం): నూతన సాంకేతికతను, అవకాశాలను అందిపుచ్చుకుని ఎంఎస్‌ఎంఈలు మరింతగా ఎదగాలని ఎంఎస్ ఎంఈ, సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నగరంలోని తాజ్ హొటల్‌లో నిర్వహించారు. మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు ఎస్.పి.సోమనాథ్, ఎంఎస్‌ఎంఈ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈ వో ఎం.విశ్వ, తిరుపతి, సత్యవేడు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసు లు, కె.ఆదిమూలం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మలతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాల్గొన్న అన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులకు అభినందన లు తెలిపారు. ఈ ఏడాది ఎంఎస్‌ఎంఈ డే థీమ్ అయిన "సస్టైన బుల్ గ్రోత్, ఇన్నోవేషన్‌కు ఎంఎస్‌ఎంఈల పాత్ర"పై ఎస్.పి. సోమనాథ్ ప్రసంగం ప్రేరణాత్మకంగా ఉందన్నారు. టెక్నాలజీ స్వీక రణ, పరిశ్రమల పునరుజ్జీవనం, ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి ఆయ న సూచనలు అమూల్యమైనవన్నారు. ఈరోజు అనేక సంస్థలు ఎంఎస్‌ఎంఈలకు మద్దతుగా జ్ఞాపకార్థక ఒప్పందాలపై (ఎంవో యూ) సంతకాలు చేశారని, ముఖ్యంగా ఎన్‌ఎస్‌ఈ(నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్)తో కుదిరిన ఒప్పందం ఎంఎస్‌ఎంఈలను ఐపీవో వైపు తీసుకెళ్లే కీలకమైన అడుగగా పేర్కొన్నారు. ఇది ఎంఎస్‌ఎంఈ ఫైనాన్సింగ్‌లో కొత్త అధ్యాయంగా అభివర్ణించారు. ఎంఎస్‌ఎంఈ లు వ్యవసాయం తర్వాత రెండవ అతిపెద్ద ఉద్యోగ కల్పన కేంద్రా లుగా నిలిచారన్నారు. ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాల్లో 90 శాతం ఎంఎస్‌ఎంఈలేనని, 60-70 శాతం ఉద్యోగాలు వీటి ద్వారానే సృష్టించబడుతున్నాయని వివరించారు. సుమారు 50శాతం ప్రపంచ జీడీపీకి ఎంఎస్‌ఎంఈలే కారణమన్నారు. భారతదేశంలో 30శాతం జీడీపీకి, 45 శాతం ఎగుమతులకు, 11 కోట్లకు పైగా ఉద్యోగాలకు ఎంఎస్‌ఎంఈలు వెన్నెముక అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 2024-25 ఆర్థిక సర్వే ప్రకారం పరిశ్రమలు రాష్ట్ర జీవీఏ(గ్రాస్ వాల్యూ యాడెడ్)లో 23.17% వంతు కల్పి స్తున్నాయని, ఇందులో ఎంఎస్‌ఎంఈల పాత్ర అత్యంత ప్రధానమై నదన్నారు. జూన్ 4, 2024న ముఖ్యమంత్రి ఎంఎస్‌ఎంఈ, సెర్ప్ శాఖలతో కూడిన ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని, ఇది దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేదన్నారు. "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" అనే దృష్టికోణంతో ఎంఎస్‌ఎంఈలు, జీవ నోపాధి, ఎన్‌ఆర్‌ఐ పెట్టుబడుల మధ్య వారధిగా పనిచేస్తుంద న్నారు. సెర్ప్ ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఉపాధి అవకాశా లను కల్పించి ఆర్థిక స్థితిని మెరుగుకు చర్యలు తీసు కుంటున్నా మన్నారు. ఉదాహరణకు: రూ.90,000 కోట్ల ఎస్‌హె చ్‌జీ క్రెడిట్ లింకేజ్ గ్రామీణ ప్రాంతాలలో రానుందని, దీన్ని ఉత్పాదక, ఉపాధి గా మార్చే ప్రయత్నాలు ప్రారంభించామన్నారు. ఇవాళ అవార్డులు పొందిన మహిళల్లో కొన్ని ఎస్‌హెచ్‌జీల నుంచి ఉండవచ్చునని, ఇది మా కార్యక్రమాల విజయానికి నిదర్శన మన్నారు.

### జిల్లాల్లో ఎంఎస్‌ఎంఈ సపోర్ట్ సర్వీసులు

ఎంఎస్‌ఎంఈలకు పలు సౌకర్యకరమైన పథకాలను అందిస్తు న్నామని, ర్యాంప్ పథకం ద్వారా ఐపీ సదుపాయాలు, స్కిల్లింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీసులు లాంటి అంశాల్లో తగు జాగ్రత్త లు తీసుకుంటున్నామని, దీనిని జిల్లా స్థాయికి విస్తరిస్తున్నామని వివరించారు. కలెక్టర్లను ప్రధాన పాత్రదారులుగా మార్చి స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంఎస్‌ఎంఈ సపోర్ట్ సర్వీసులను అమలు చేస్తామన్నారు. సూక్ష్మ తరహా ఎంటర్ ప్రైజర్‌లు చిన్న తరహా ఎంటర్‌ప్రైజర్‌గా మారాలని, చిన్న తరహా ఎంటర్‌ప్రైజర్ మధ్య తరహా ఎంటర్ ప్రైజర్‌గా మారాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ఎంఎస్‌ఎంఈలపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. కొన్ని పార్కులు సెక్టార్ స్పెసి ఫిక్‌గా అభివృద్ధి చేయబడతాయని, ఇస్రో వంటి సంస్థల సమీపం లో అంతరిక్ష సంబంధిత ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేయా లనే యోచన ఉందన్నారు. ప్రభుత్వమే కాకుండా ప్రైవేటు వారు కూడా పార్కులను నిర్మించవచ్చన్నారు. ప్రభుత్వం రూ.5 లక్షలు ఎకరాకు సీఈటీపీ, డీశాలినేషన్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రోత్సాహకా లు కూడా అందిస్తుందన్నారు. ప్రపంచం దిశగా ఎంఎస్‌ఎంఈలు ఆలోచించాలని డిజిటల్ టెక్నాలజీని స్వీక రించాలని, ఓఎన్‌డీసీ, ఈఆర్‌పీ, ఏఐ, ఐవోటీ వంటి టూల్స్ ఎంఎస్‌ఎంఈలను సమర్ధ వంతంగా మారుస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మా ట్లాడుతూ జిల్లాలో 1.80 లక్షల మంది ఎంఎస్‌ఎంఈలపై ఆధా రపడి ఉన్నారన్నారు. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కార్యక్ర మంలో 2024-25 సంవత్సరానికి 186 యూనిట్ల లక్ష్యానికి 647 యూని ట్‌లను స్థాపించడం జరిగిందన్నారు.

### తొమ్మిది కంపెనీలతో ఒప్పందాలు

ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో ఎం.విశ్వ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తొమ్మిది ఎంవోయూలను కుదు ర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. 1. ఎన్‌ఆర్‌డీసీ (నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), 2. ఎంఎస్‌ఎంఈ టెక్నా లజీ సెంటర్, పూడి, విశాఖ, 3.ఎన్‌ఐ-ఎంఎస్‌ఎంఈ (నేషనల్ ఇనిస్టి ట్యూట్ ఫర్ ఎంఎస్‌ఎంఈ), 4.ఎన్‌ఐడీ(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ దురియన్), సెర్ప్ అండ్ ఏపీఎంఎస్‌ఎంఈడీసీ ట్రిపార్టైట్ అగ్రి మెంట్, 5.ఎన్‌పీసీ(నేషనల్ ప్రోడక్టివిటీ కౌన్సిల్), 6.సీఎస్‌టీ ఎంఎస్‌ఈ(క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్), 7.సిడ్బీ(స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), 8.ఎఫ్‌టీఈవో(ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్స్ ఆర్గనైజేషన్, 9.ఎన్‌ఎస్‌ఈ(నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో ఒప్పం దాలు కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆర్‌బీ ఎస్‌ఎం ట్రాకర్‌ను ప్రారంభించి ర్యాంప్ ఎక్స్‌ప్లైనర్, ఎం ఎస్‌ఎం ఈ స్కీమ్ బుక్‌ను అతిథులతో ఆవిష్కరించారు. ప్రతిభ కనబ రచిన ఎంఎస్‌ఎంఈలకు జ్ఞాపికలను అందించి సత్కరించా రు. ఎన్‌ఎస్‌ఈ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ అయ్యర్ మంత్రిని సన్మానించారు. ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న ఎంఎస్‌ఎంఈ ఎగ్జిక్యూటి వ్ డైరెక్టర్ సుదర్శన్‌బాబును సత్కరించారు.

---

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

- పెట్టుబడులతో రండి.. భరోసా కల్పిస్తాం
- స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం
- టూరిజం కాన్‌క్లేవ్‌లో మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ(చైతన్యరథం): ఏపీలో టూరిజం ప్రాజెక్టుల వేగ వంతం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటకులకు ప్రపంచ స్థాయి అనుభవాల కల్పన, స్థానిక భాగస్వామ్యాలకు ప్రయోజనం చేకూర్చేం దుకు ఇన్వెస్టర్ల సహకారం అవసరమని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడిం చారు. శుక్రవారం విజయవాడ ఎంజీ రోడ్డులోని మురళీ ఫార్చ్యూన్ హొటల్‌లో రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం, ఏపీటీడీసీ సంయుక్తంగా రెండోరోజు నిర్వహించిన టూరిజం కాన్‌క్లేవ్ టెక్ ఏఐ 2.0లో సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. తొలిరోజు పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడే అంశాలపై చర్చ జరగగా.. రెండో రోజు రాష్ట్ర పర్యాటక విధా నాలు, నిర్దేశిత లక్ష్యాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీ పర్యాటకం పెట్టుబడులకు అనుకూలమని, రాష్ట్ర ప్రభు త్వంతో కలిసి ఆలోచనలు పంచుకుని పెట్టు బడులతో వస్తే భరోసా కల్పించే బాధ్యత తమదని ఇన్వెస్టర్లకు హామీ ఇచ్చారు. తొలి రోజు పర్యాటక రంగ అభివృద్ధికి దోహద పడే అంశాలపై జరిగిన చర్చలో ఇన్వెస్టర్ల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసు కుంటామని తెలిపారు. 2047నాటికి రాష్ట్రా న్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఏపీలో పర్యాటకరంగానికి సీఎం చంద్రబాబు పారిశ్రామిక హోదా కల్పించడంతో అభివృద్ధికి ఊతం వచ్చింద ని, అనంతరం పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయ న్నారు. ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ఇది సరైన సమయమని సూచించారు. గత ఐదేళ్లలో టూరిజం నిరా దరణకు గురైం దన్నారు. ఇప్పటికే నూతన పర్యాటక పాలసీ ప్రకటించామని తెలిపారు. సుస్థిర, సమగ్ర పర్యటకాభివృద్ధికి బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు. ఏపీని అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే స్వదేశీ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి, సీబీడీడీ స్కీమ్‌ల ద్వారా వందలాది కోట్ల నిధులుకేంద్రం మంజూరు చేసిందని తద్వారా పర్యాటక అభివృద్ధి పట్టాలెక్కుతుం దన్నారు. పీపీపీ విధానం ద్వారా పర్యటకాభివృద్ధి చేస్తున్నామన్నారు. జూన్ 26న రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు.

### ఆరు అంశాలతో ముందుకు..

బ్రాండింగ్, మార్కెటింగ్, ఉత్పత్తి, ప్రాజె క్టులు, పెట్లుబడులు, భాగస్వామ్యం, టెక్ ఎనేబుల్‌మెంట్, క్రియేటివ్ ఎకానమీ, కెపాసిటీ బిల్డింగ్ తదితర ఆరు అంశాలపై ఏపీ పర్యాటక రంగం ముందుకు తీసుకు వెళ్తున్నామని వివరించారు. పర్యాటక ప్రాజె క్టులకు సింగిల్ విండో ద్వారా అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. ఏపీలో పెట్టు బడు లు పెట్టండి.. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఇన్వెస్ట ర్లకు భరోసా ఇచ్చారు.

---

# పేదల పొట్టకొట్టిన దుర్మార్గుడు జగన్

- ఆయనలా ప్రజలను మోసం చేయం
- రూ.5కే పేదల ఆకలి తీరుస్తున్నాం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

కొండపి(చైతన్యరథం):అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి రూ.5కే పేదల ఆకలి తీర్చుతున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో రూ.61 లక్షలతో నిర్మించనున్న అన్న క్యాంటీన్ నూతన భవన నిర్మాణానికి కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి శంకు స్థాపన చేశారు.టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ను ప్రారంభించగా గత వైసీపీ ప్రభుత్వం వాటిని మూసివేసి పేదల పొట్ట కొట్టింది.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి రూ.5కే పేదల ఆకలి తీరుస్తున్నాం. దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇంటి వద్దకే రేషన్ అందజేస్తున్నాం. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం ఇస్తున్నాం. దీపం 2, పెన్షన్ల పెంపు అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నట్టు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి అన్న క్యాంటీన్ ప్రారంభించు కునేలా చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. అనంతరం సింగరాయకొండ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి ఆధునికీకరణ పనులను పరిశీలించారు. నాణ్యతతో పనులను పూర్తి చేసేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.



# విద్యుత్ ఛార్జీల పెంపు ఆలోచన లేదు

- వచ్చే ఎన్నికల నాటికి తగ్గింపే లక్ష్యం
- నెంబర్‌వన్ శిక్షణ కేంద్రంగా ఈసీబీసీ
- నాణ్యమైన గ్రీన్ ఎనర్జీ అందిస్తాం
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఎనర్జీ కన్జర్వేషన్ భవనం ప్రారంభం



విశాఖపట్నం(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశ యాలకు అనుగుణంగా వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఏపీఈపీ డీసీ ఎల్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో రూ.14 కోట్ల వ్యయంతో నిర్మిం చిన సూపర్ ఈసీబీసీ(ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్) భవనాన్ని శు క్రవారం ఆయన ప్రారంభించారు. విద్యుత్ ఉద్యోగుల శిక్షణ కోసం ప్రత్యేకంగా నిర్మించిన సూపర్ ఈసీబీసీ భవనం దేశంలోనే అత్యుత్తమ శిక్షణ కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఈసీ బీసీ నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన ఈ భవనం ద్వారా సుమారు 40 శాతంపైగా విద్యుత్ ఆదా అవుతుండటం ఆదర్శప్రా యమని కొనియాడారు. విద్యుత్ శాఖలో వివిధ ప్రమాదాలతో విధుల్లో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియా మక పత్రాలు అందజేశారు. ఈపీడీసీఎల్ పరిధిలోని సుమారు 20 మందికి సంస్థలో ఉద్యోగం కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. విద్యుత్ శాఖలో ఉద్యోగులు చనిపోతే వారి కుటుంబాలు ఏళ్ల తరబడి ఉద్యోగం కోసం ఆఫీసుల చుట్టూ తిరగకుండా వీలైనంత తక్కువ రోజుల్లోనే నియామక పత్రాలు అందజేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 13 నెలల్లో సుమారు 180 మందికి నియామక పత్రాలు అందజేసి నట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదాల్లో మరణించిన సిబ్బందికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని తెలిపారు. 24 గంటలూ నాణ్యమైన గ్రీన్ ఎనర్జీని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించే లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 20 లక్షల సోలార్ విద్యుత్ కనెక్షన్లను ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న ట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గంలోనూ కనీ సం 10 వేల సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్న ట్లు వెల్లడించారు. అదేవిధంగా పీఎం కుసుమ్ పథకంలో భాగంగా వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి పగటి పూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. దీనితో పాటు రాష్ట్రం లోని మూడు లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ కనెక్షన్లను అనుసంధానించే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఈ కేంద్రాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిపేలా, ప్రభా వవంతంగా ఉపయోగపడేలా ఒక గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయా లన్న ప్రతిపాదనను తెలిపారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. కుసుం పథకం కింద 3 లక్షల వ్యవసాయ సౌర పంపుల కనెక్షన్లను కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, 20 లక్షల ఎస్సీ/ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సౌర రూఫ్‌టాప్ ఏర్పాటు చేస్తామని, బీసీలకు అదనంగా రూ.20,000 సబ్సిడీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10,000 సౌర రూఫ్ టాప్ కనెక్షన్ల లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నాణ్యమైన విద్యుత్ అవసరమని చెప్పారు. ఎంపీ ఎం.భరత్ రూఫ్ టాప్ సోలార్ అమలును వేగవంతం చేయాలని కోరుతూ ఈసీబీసీ భవనాన్ని విజయవంతంగా నిర్మించి న ఏపీఈపీడీసీఎల్ సిబ్బందిని అభినందించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్, సీఎండీ పృథ్వీతేజ ఇమ్మడి పెద వాల్తేరులో ఏర్పాటు చేసిన స్మార్ట్ భవ నాన్ని, విశాఖ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి మొక్క లు నాటారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధ్రప్రసాద్, ఎమ్మెల్సీ వి.చిరంజీవిరావు, ఏపీఈపీ డీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధి పనులకు శాప్ బోర్డు ఆమోదం



విజయవాడ (చైతన్య రథం): నూతనంగా నియమితులైన శాప్ డైరెక్టర్లతో శాప్ ఛైర్మన్ రవినాయుడు అధ్యక్షతన శాప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం తొలి సమావేశం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగిన 84వ బోర్డు సమావేశంలో ఎండీ పీఎస్ గిరీషాతోపాటు బోర్డు సభ్యులు పాల్గొని క్రీడాభివృద్ధిలో భాగంగా పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఎస్సీ నియోజకవర్గాలైన బంగారుపాలెం, గూడూరు, అమలాపురంలో క్రీడావికాస కేంద్రాల నిర్మాణాలకు బోర్డు ఆమోదించింది. పెండింగ్‌లోవున్న 51మంది కాంటింజెంట్ సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు. ఔట్ సోర్సింగ్‌లో 15మంది కోచ్‌లను నియమించేందుకు నిర్ణయం తీసుకున్నారు. క్రీడాకారుల అభివృద్ధికి స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఫండ్ ట్రస్ట్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. అలాగే జిల్లాల్లో కేపీకేలు, ప్లే ఫీల్డుల అభివృద్ధికి థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారా కట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 110మంది కోచ్‌లను నియమించేం దుకు ప్రభుత్వానికి ప్రతిపాదించాలని శాప్ బోర్డు నిర్ణయించింది. దేశంలోనే తొలిసారి రాత పరీక్ష లేకుండా మెగా డీఎస్సీలో 421 పోస్టులను క్రీడాకారుల కు కేటాయించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్, కేబినెట్‌కు శాప్ బోర్డు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోర్డు సభ్యులు కొవ్వాసు జగదీశ్వరి, ఇ రజనీ, పేరం రవీంద్రనాథ్, పీబీవీఎస్ఎన్ రాజు, ఎస్ సంతోష్ కుమార్, బొమ్మినేని శివ, ఎ రమణా రావు, ఎండీ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పార్వతీపురం ముందడుగు

- సమన్వయంతో జిల్లా అభివృద్ధి పథం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- మహిళలకు చెక్కులు, రైతులకు యంత్రాలు
- పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పార్వతీపురం మన్యం జిల్లా(చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పార్వతీ పురం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్ష జరిగింది. వ్యవసాయ శాఖ మంత్రి, మన్యం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గిరిజన, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి,పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తదితరులు పాల్గొ న్నారు. అంతకుముందు పాలకొండ కూటమి నేతలు పి.భూదేవమ్మ, రామి నాయుడు ఘన స్వాగతం పలికారు. ఈ సం దర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లా సమగ్రాభి వృద్ధికి సమన్వయంతో జిల్లాను అభివృద్ధిపథంలో తీసుకెళదా మని పిలుపునిచ్చారు. అభివృ ద్ధిలో జిల్లా ద్వితీయ స్థానంలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. పర్యాటక రం గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. మహిళల ఆర్థికాభివృ ద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. శ్రీనిధి, బ్యాంక్ లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రూ.49.75 కోట్లు రుణం మంజూరు చేయగా అందుకు సంబంధించి చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. మహిళల అభివృద్ధి, కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతుల కు రాయితీపై వ్యవసాయ యంత్రాలు అందజేశారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగు అధికంగా ఉందని, పండించిన పంటలకు మంచి ధర రావాలంటే పంటలో క్వాలిటీ మెరుగ్గా ఉండాలన్నారు. అటవీ ఉత్పత్తులకు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. పాలకొండ ప్రాం తంలో పైనాపిల్ పంట అధికంగా సాగు చేస్తున్నందున బై ప్రొడక్ట్స్ తీసుకురావాల్సిన అవసరం గుర్తించామని తెలిపారు. ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గిరిజన ప్రాంతంలో రహదారు ల ఏర్పాటుకు ప్రత్యేకత చర్యలు చేపడుతున్నామని అన్నారు. జం జావతి ప్రాజెక్టు రైతులకు ఉపయోగపడేలా 15,000 ఎకరాలకు సాగునీరు అందించేలా ఒరిస్సా గవర్నమెంట్‌తో చర్చించేందుకు శ్రద్ధ చూపుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధి కారులు అశుతోష్ శ్రీవాస్తవ్, సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత పాల్గొన్నారు.



# పేదలకు సకల సౌకర్యాలతో పక్కా ఇళ్లు

- త్వరగా పెండింగ్ పనులు పూర్తిచేస్తాం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- విశాఖ, అనకాపల్లిలో లేఅవుట్ల పరిశీలన




విశాఖపట్టణం(చైతన్యరథం): రాష్ట్రంలోని పేదలందరికీ సకల సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు కట్టిస్తామని, ఎన్టీఆర్ కాలనీల్లోని పెండింగ్ పనులను అతి త్వరలోనే పూర్తి చేసి ఇళ్లను అందుబా టులోకి తీసుకొస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్టణం జిల్లా ఆనందపురం మండలంలోని గిడిజాల, అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని పైడివాడ అగ్రహారం గృహ నిర్మాణ లేఅవుట్లను స్థానిక ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేశ్‌బాబులతో కలిసి ఆయన సందర్శించారు. నిర్మాణాల కోసం అందుబాటులో ఉంచిన ఇనుము, ఇసుక, ఇతర ముడిసరుకులను, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం లేవుట్ల పరిధిలో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడారు. నాణ్యంగా ఇళ్లను నిర్మించి పేదలందరికీ అందజేస్తామని ఉద్ఘాటించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే వారికి 3 సెంట్లు, పట్టణ ప్రాంతం వారికి 2 సెంట్లు స్థలం ఇస్తామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలనీలకు సమీపం లో దుకాణ సముదాయాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రతి కాలనీకి అతి త్వరలోనే తాగునీటి సదుపాయం కల్పిస్తామని, రెండు మూడు నెలల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. వీలైనంత త్వరలో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. గృహ నిర్మాణ లేఅవుట్లలో, ఇళ్ల నిర్మాణాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై లోతైన విచారణ చేయి స్తామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సకాలంలో పనులు పూర్తి చేయని గుత్తేదార్లను అవసరమైతే తొలగిస్తామని చెప్పారు. అనర్హులు ఉంటే వారిని కూడా తొలగించి అర్హులైన వారికి తిరిగి మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఆయా లేఅవుట్లలో ఇంకా ప్లాట్లు మిగిలి ఉన్నాయని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకురాగా అర్హత ఉండి ఇల్లు రానివారు ఉంటే వారికి ఇవ్వాలని అధికారులకు సూచించారు. గిడిజాల, పైడివాడ అగ్రహారంలో అక్కడి స్థానికులు మంత్రితో మాట్లాడుతూ ఇక్కడ విశాఖ నగరానికి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేశారని, స్థానికులమైన మాకు ఇవ్వలేదని చెప్పగా మంత్రి సానుకూలంగా స్పందించారు. పీఎంఏవైలో భాగంగా ఇళ్లు రానివారిని గుర్తించి ప్రాధాన్యత ఇస్తా మని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, హౌసిం గ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ గ్రోవర్స్, ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఇతర ప్రజా ప్రతినిధులు, హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఈఈలు, సమాచార పౌర సంబంధాల జేడీ వి.మణిరామ్, డీడీ కె.సదారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిగా మిషన్ వాత్సల్య అమలు

- తూర్పుగోదావరిలో పీఎం కేర్ చెక్కు పంపిణీ
- తల్లిదండ్రులు కోల్పోయిన కుమార్తెకు సాయం
- మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తిగా కార్యక్రమం
- రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి ఉద్ఘాటన
- 23 ఏళ్లు నిండాక లబ్ధిదారులకు రూ.10 లక్షలు

రాజమండ్రి(చైతన్యరథం): భారతదేశంలోనే మొట్టమొదటిగా మిషన్ వాత్సల్య – పీఎం కేర్ పథకం రాష్ట్రంలో అమలు అయిం ది. పథకానికి సంబంధించిన చెక్కును ఏపీలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన లబ్ధిదారు సుమమణికి అందజేశారు. శు క్రవారం ఉదయం స్థానిక పోలీసు కల్యాణ మండపంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజమం డ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ఎమ్మెల్సీ సోము వీర్రా జు, రాజమండ్రి పట్టణ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. కొవ్వూ రు మండలం దొమ్మేరుకు చెందిన సుమమణికి చెక్కును అందజే శారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే సూక్తికి ఈ కార్యక్రమమే ఉదాహరణ అని చెప్పా రు. దేహం దేవాలయం అయితే, అందులోని జీవుడే నారాయ ణుడని స్కంద పురాణం పేర్కొంటోందని అన్నారు. దేశంలో కొవిడ్ కారణంగా కోట్ల మంది మృతిచెందుతారని, దీనికి కారణం పరిశు భ్రతపై భారతీయులు శ్రద్ధ వహించకపోవడమేనని ఒక అంతర్జా తీయ సంస్థ నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. కానీ నరేంద్ర మోదీ చేపట్టిన స్వచ్ఛభారత్, ఇతర పటిష్ఠ విధానాల వల్ల కోవిడ్ మరణా లను గణనీయంగా తగ్గించగలిగామని చెప్పారు. దేశంలో వ్యాక్సి న్ల తయారీకి కూడా భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని చెప్పా రు. కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన పిల్లలను వారి బంధువులు సైతం ఆదరించలేదన్నారు. ఆ సమయంలో ప్రధాని అండగా నిలిచి వారి కోసం పీఎం కేర్ పథ కాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రధాని చైర్‌పర్సన్‌గా, కేంద్ర ఆర్థి క, రక్షణ, హోంశాఖ మంత్రులతో పాటు పారిశ్రామికవేత్తలు సభ్యులుగా ఉండే పీఎం కేర్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేసిం దని చెప్పారు. రూ.10 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి లబ్ధిదారుకు 23 సంవత్సరాలు దాటిన తర్వాత అందజేయటం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అందులో భాగంగా దేశంలో మొదటి చెక్కును ప్రత్తిపాటి సునియా సుమమణికి అందజేస్తున్న ట్లు చెప్పారు. ఈ ఆర్థిక సహాయాన్ని తన కుమార్తె భవిష్యత్తుకు వినియో గిస్తానన్న సుమమణిని, ఆమె భర్తను ఎంపీ ప్రత్యేకంగా అభి నందించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ తల్లిదం డ్రులను కోల్పోయిన సుమరాణికి నెలనెలా రూ.4000 ఆర్థిక సాయం అందజేసినట్లు చెప్పారు. గతంలో వివిధ విభాగా ల కింద ఉన్న స్వగృహ హోమ్స్, శిశుగృహాలు, విద్యా, సంక్షేమ సదుపాయాలు, జువెనైల్ జస్టిస్ వంటి కార్యక్రమాలు మిషన్ వాత్సల్య కిందకు తెచ్చినట్లు చెప్పారు. తద్వారా చిన్నారుల సంక్షేమం మరింత మెరుగ్గా చేపట్టే అవకాశం కలిగిందన్నారు. లబ్ధిదారు సుమారాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని లోటును ప్రభుత్వం తీర్చిందని చెప్పారు. ఏడవ తరగతిలోనే తం డ్రిని కోల్పోయా.. కరోనా రెండవ విడతలో (సెకండ్ వేవ్) లో తల్లిని కోల్పోయా.. ఆ సమయంలో తనను చూసేవారు ఉన్నా చదివించే వారు లేరని తెలిపింది. కానీ పీఎం కేర్ ద్వారా తాను చదువు కొనసాగించి నర్సింగ్ పూర్తి చేయగలిగానని చెప్పారు. కార్యక్రమం చివరిలో ఒకటవ తరగతిలో చేరబోతున్న చిన్నారులకు "గ్రాడ్యుయేషన్ డే" ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఐసీడీ ఎస్ పీడీ శ్రీలక్ష్మి, అర్బన్ సీడీపీవో నరసమ్మ, స్త్రీ, శిశు సంక్షేమ సిబ్బంది, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్‌కు ఎంఎస్ఎంఈ ఇంపాక్ట్ అవార్డ్

- దేశంలో రెండో స్థానంతో రజత పతకం
- ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈవో ఎం.విశ్వ

తిరుపతి(చైతన్యరథం): దేశవ్యాప్తంగా లక్షకు పైగా ఎంఎస్ ఎంఈలు నిర్వహించిన సర్వేలో ఆంధ్రప్రదేశ్‌కు రజత పతకం లభించిందని ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో ఎం.విశ్వ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పతకాన్ని నేషనల్ ఎంఎస్ఎంఈ ఇంపాక్ట్ అవార్డ్స్ 2025లో భాగంగా రాష్ట్ర పరిశ్ర మల శాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్ స్వీకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం న్యూఢిల్లీలోని లలిత్ హోటల్‌లో జరగ్గా మాజీ కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రి, మాజీ రాజస్తాన్ గవర్నర్ కల్రాజ్ మిశ్రా చేతులమీదుగా అందుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్రకు స్వర్ణ పతకం, ఉత్తర ప్రదేశ్‌కు కాంస్య పతకం దక్కిందని తెలిపారు. ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవం సందర్భంగా రజత పతకం లభించినందుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల మంత్రి టి.జి.భరత్ అధికారులను అభినం దించారు. ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసిం గ్ శాఖల కార్యదర్శి ఎన్.యువరాజ్ అభినందనలు తెలిపినట్లు చెప్పారు.

# ఏపీ మద్యం కేసు.. హైకోర్టులో చెవిరెడ్డికి దక్కని ఊరట

అమరావతి (చైతన్య రథం): ఏపీ మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట దక్కలేదు. విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. మద్యం కేసులో ఏ39గా ఉన్న మోహిత్‌రెడ్డి ఎఫ్ఐఆర్‌లో తన పేరు తొలగించాలని, అరెస్టునుంచి రక్షణ కల్పించాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శు క్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై దిగువ కోర్టులో విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

## విశాఖ ఉక్కు కర్మాగారంలో

# మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునఃప్రారంభం

విశాఖ (చైతన్య రథం): విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను పునఃప్రారంభించారు. ఉక్కు శాఖ జాయింట్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి దయా నిదాన్‌పాండే, ఇంఛార్జి చైర్మన్ ఏకే సక్సెనా కలసి పునఃప్రారం భించారు. ఈ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారం భించడం వల్ల ప్రస్తుతం ఉన్న రెండిం టితో కలిపి రోజుకు 21,000 టన్నుల హాట్ మెటల్ (పిగ్ ఐరన్) ఉత్పత్తి జరుగు తుందని అధికారులు తెలిపారు. మార్చినుంచి మే వరకు ఆపరేషనల్ ప్రాఫిట్ రావడంతో ఇప్పటినుంచి విశాఖ ఉక్కుకు నికర లాభాలు వస్తాయని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్రీడాభివృద్ధికి కూటమి కృషి

- అమరావతిలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు
- స్పోర్ట్స్ అథారిటీకి ఏపీ క్రికెట్ అసోసియేషన్ సహకారం
- వైసీపీ హయాంలో క్రీడాకారులకు తీవ్ర అన్యాయం
- మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో 421 ఉద్యోగాల కల్పన
- క్రీడాకారుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- శాప్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారంలో రాంప్రసాద్ రెడ్డి, కేశినేని చిన్ని స్పష్టం



విజయవాడ (చైతన్య రథం): ఏపీలో క్రీడల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విశేషమైన కృషి చేస్తుందని, దానిలో భాగంగా అమరావతి వేదికగా 2500 ఎకరాల్లో అత్యద్భుతమైన స్పోర్ట్స్ సిటీని నిర్మించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శాప్‌ఛైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. శాప్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంత్రి, ఎంపీ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుత శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. శాప్ డైరెక్టర్లుగా నియమితులైన కొవ్వాసు జగదీశ్వరి, ఇ రజినీ, పేరం రవీంద్రనాథ్, పీబీవీఎస్ఎన్ రాజు, ఎస్ సంతోష్‌కుమార్, బొమ్మినేని శివ, ఎ రమణారావు, ఎండీ రమేష్ కుమార్‌లతో క్రీడామంత్రి ప్రమాణం చేయించగా.. సంతకాలు చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శాప్ డైరెక్టర్లను ఘనంగా సత్కరించారు.

### ఏపీ స్పోర్ట్స్ పాలసీ భేష్: శివనాథ్

ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాభివృద్ధి, యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌లో భాగంగా 2014-2019 మధ్య రూపొందించిన ప్రణాళికల ద్వారా ఆంధ్రప్రదేశ్ క్రీడారంగానికి పునాదులు పడ్డాయన్నారు. క్రీడల్లో రాజకీయాలు వద్దని, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత వైసీపీ నాయకులు క్రీడాస్ఫూర్తిని దెబ్బతీసేలా రాజకీయాలను పెంచి పోషించారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీని రూపొందించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. నూతనంగా నియమితులైన డైరెక్టర్లు క్రీడలను అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పాఠశాలలోనూ క్రీడలు ఆడేందుకు వసతులు కల్పించేలా నారా లోకేష్ ప్రణాళిక రూపొందించారన్నారు. త్వరలో శాప్ ఆధ్వర్యంలో విజయవాడలో ఫెస్ట్ నిర్వహించనున్నామన్నారు. అమరావతి వేదికగా త్వరలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ రానుందని, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి శాప్‌తో కలిసి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ పనిచేస్తుందన్నారు.

### రాజకీయాలకు అతీతంగా క్రీడాభివృద్ధి: మండిపల్లి

రాజకీయాలకు తావులేకుండా కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తుందని క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. 20ఏళ్లుగా క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నవారిని శాప్ డైరెక్టర్లుగా నియమించడం శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో భాగంగా రాజకీయ ప్రమేయం లేకుండా స్పోర్ట్స్ కోటా కింద 421 ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సీఎం చంద్రబాబు సారధ్యంలో ఏపీలో క్రీడల అభివృద్ధి వేగవంతమైందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కలిసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామన్నారు. శాప్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వంనుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని, క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

### క్రీడాకారుల భవిష్యత్తే ముఖ్యం: రవినాయుడు

క్రీడాకారుల భవిష్యత్తే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమని, ఆ దిశగా క్రీడాకారులకు మేలు చేకూర్చేందుకు కృషి చేస్తుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల సమిష్టి కృషితో ఏపీలో క్రీడారంగం అభివృద్ధి చెందుతుందన్నారు. క్రీడలు, క్రీడాకారుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు క్రీడలను మరింత బలోపేతం చేసేందుకు శాప్ పాలకమండలి సాయ శక్తులా కృషి చేస్తుందన్నారు. క్రీడలను ప్రోత్సహించే వ్యక్తులను శాప్ డైరెక్టర్లుగా నియమించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద్, విజయనగరం రీజనల్ ఆర్టీసీ ఛైర్మన్ దన్నుదొర, బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు రఘురామరాజు, స్టేట్ ట్రైబల్ ఎడ్వయిజరీ కమిటీ సభ్యులు ధారూనాయక్, జబర్దస్త్ కమెడియన్ ఆటో రాంప్రసాద్ తదితరులు పాల్గొని శాప్ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగయ్య చావుకు కారణం కాదని

# జగన్‌రెడ్డి చెప్పే ధైర్యముందా?

- కారుతో తొక్కించి.. మానవత్వం కూడా లేదు
- చేసిన తప్పు ఒప్పుకుని ప్రాయశ్చిత్తం చేసుకోండి
- తల్లి, చెల్లి ఫోన్లనూ ట్యాప్ చేయించిన ద్రోహి
- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరం
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): సింగయ్య మృతికి తాను కారణం కాదని ప్రెస్‌మీట్ పెట్టి చెప్పే ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా అని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. జగన్ కారు కింద సింగయ్య పడి నలిగిపోతున్నా పట్టించుకో కుండా ముళ్లపొదల్లో పడేసి వెళ్లిపోయిన వైసీపీ నేతలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? తల్లి, చెల్లి ఫోన్ల ను కూడా ట్యాప్ చేయించి దొంగ చెవుల తో విన్న వ్యక్తులు ప్రజాస్వా మ్యం గురించి మాట్లాడుతుంటే..దెయ్యాలు వేదాలు వల్లిం చినట్లు ఉందన్నారు.ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిన వ్యక్తులే.. గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉంది. జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించేది కేంద్రం. అది వైసీపీ నేతలకుతెలియదు.ఇది తెలియ కుండా జగన్‌కు భద్రతపై వైసీపీ నేతలు నానాయా గీ చేస్తున్నారు. భద్రత విషయంలో ఒక మాజీ ముఖ్యమంత్రికి ఎంత ప్రోటోకాల్ ఇవ్వాలో రాష్ట్ర ప్రభుత్వం అది కల్పిస్తుంది. నిబంధనలు తుంగలో తొక్కి సింగయ్య ప్రాణాలు పోవ డానికి కారణమై కూడా నిజం కళ్ల ముందు కనిపిస్తున్నా వైసీపీ నేతలు నిజాన్ని పక్కదారి పట్టిస్తూ విషప్రచారం చేస్తున్నారు. సింగయ్యను చంపింది కాక కల్పిత కథలంటూ అబద్ధాలతో మభ్యపెట్టాలని చూస్తున్నారు. మానవత్వం ఉన్న ఎవరైనా సింగయ్యను ముళ్లపొదల్లో పడేసి వెళతారా? జగన్ వెనక అన్ని కార్లు ఉన్నా ఏ ఒక్క దానిలో అయినా ఎక్కించుకుని ఆసుపత్రికి తీసుకెళ్ల కూడదా? తప్పు ఒప్పు కోకుండా సమర్థించుకుంటున్న వైసీపీ నేత లు సిగ్గులేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

### ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే నవ్విపోతున్నారు

నాడు వివేకా చావును ముందు గుండె పోటు అన్నారు.. మధ్యా హ్నానికి మర్డర్ అని ప్రచారం చేశారు.. సాయంత్రానికి నారాసుర రక్తచరిత్ర అని అబద్ధాలు ప్రచారం చేశారు. అసలు హంతకులు తెలిసే సరికి ఆ హంతకులను జగన్‌రెడ్డి రక్షిస్తున్నాడు. చంద్రబాబు కుప్పం పోయిన ప్పుడు అడ్డుకున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు లో అడ్డుకున్నారు. అనపర్తి పర్యటనలో లారీలను అడ్డంపెట్టి అడ్డుకున్నారు. మాచ ర్లలో టీడీపీ కార్యకర్త పరామర్శకు వెళు తుంటే.. చంద్రబాబు నివాసానికి తాళ్లు కట్టారు. జోగి రమేష్ వైసీపీ మూకలతో చంద్రబాబు ఇంటిపై దాడికివచ్చాడు. చంద్రబాబు అంగళ్ల పర్యట నలో పెద్దిరెడ్డి కనుసన్నల్లో దాడులు చేశారు. అది మాకు సంబం ధం లేకపోయినా హత్యాయత్నం కేసులు పెట్టి హింసించారు. లోకేష్ పర్యట నను అడ్డుకుంటూ నానా ఇబ్బందులు పెట్టారు. ఈ సంఘటనలు ఎవరూ మరచి పోలేదు జగన్‌రెడ్డి. ఇలాంటి మీరు ప్రజా స్వామ్యం గురించి.. హక్కుల గురించి మాట్లాడుతుంటే అందరూ సిగ్గుతో తలవం చుకుంటున్నారు. జగన్ నోటి నుంచి ప్రజా స్వామ్యమంటూ మాటలొస్తుంటే నవ్విపోదు రు గాక నాకేటి సిగ్గు అని ముక్కు మీద వేలేసుకుంటున్నారు.. ఇప్పటికైనా వైసీపీ మూకలు సింగయ్య మృతిపై నిజాన్ని అంగీకరించాలని హితవుపలికారు.

# రాష్ట్రాభివృద్ధికి వారధిలా ఏపీఎన్ఆర్టీ

- తెలుగువారిని నెంబర్‌వన్‌గా నిలబెట్టడమే లక్ష్యం
- ఎన్నారైల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన
- మన విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగాలకు ప్రణాళికలు
- ఏపీఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరు రవికుమార్





తాడేపల్లి(చైతన్యరథం): ప్రపంచ వ్యాప్తంగా మా ప్రవాసాంధ్రు ల అభ్యున్నతకి, రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా ఏపీఎన్ ఆర్టీని తీర్చిదిద్దుతానని ఏపీఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరు రవికుమార్ తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, ఏపీఎన్ ఆర్టీ సొసైటీ అధ్యక్షుడిగా ఆయన పదవీ శుక్రవారం తాడేపల్లి సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పుడు పీ4 విధానంలో భాగస్వా ములై పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. తెలుగు వాళ్లు ఎక్కడున్నా నంబర్ వన్‌గా ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యామనికి అనుగుణంగా, నారా లోకేష్ సూచనల మేరకు తాము పనిచేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్నారైలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా చేస్తామని, ఉద్యోగస్తులుగా ఉన్న ఎన్నారైలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తామని తెలిపారు. దీంతో పాటు విదేశాల్లో ఉన్న మన విద్యా ర్థులకు ఉద్యోగాలు వచ్చేలా మెరుగైన ప్రణాళికలు రూపొందించ నున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం వివిధ దేశాల్లోని మన రాష్ట్ర ప్రభుత్వ కో-ఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతామని తెలిపారు. ఎన్నారైలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్రమంలో ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన కార్యకలా పాలు మెరుగయ్యేలా ఏపీఎన్ఆర్టీ సొసైటీ తగిన విధంగా పని చేస్తుందని.. దీని వల్ల మరింత మందిని వ్యాపారస్తులుగా తీర్చిదిద్దే అవకాశముంటుందని అన్నారు. ఇందుకోసం ఏపీ ఎన్నారై వ్యవ హారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహకారం తీసుకుంటా మన్నారు. అలాగే సీఈవో హేమలత రాణి అనుభవం కూడా సొసైటీ అధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ఉపయో గపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నారైల పెట్టుబడులను మరింత పెంచేందుకు కృషి చేస్తామని, ఎన్నారైలకు భరోసాగా ఉండేందుకు ప్రత్యేక ఇన్సూరెన్స్ ప్యాకెజీలను అందుబాటులోకి తీసుకొచ్చి ఎన్నారైలకు, ఇన్సూరెన్స్ కంపెనీలకు మధ్య అనుసం ధానకర్తగా పనిచేస్తుందన్నారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయా లు, సాహిత్యాలను విదేశాల్లోనూ ప్రోత్సహించడంతో పాటు ఆయా దేశాల్లో శ్రీవారి కల్యాణం, బెజవాడ దుర్గమ్మ పూజలు, శ్రీశైలం మల్లన్న అభిషేకాలను కూడా నిర్వహించే ఏర్పాటు చేస్తామన్నారు. అమరావతిలో ఎన్నారైల భాగస్వామ్యంతో రూ.950 కోట్లతో నిర్మిం చనున్న ఎన్ఆర్టీ ఐకానిక్ టవర్ నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నారై వ్యవహారాలపై మంచి పట్టున్న వేమూరు రవికుమార్‌కు ప్రభుత్వం, పార్టీ నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, ఇంటూరి నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీఎస్ఎస్ఎడీసీ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ గణేష్‌కుమార్, ఏపీఎన్ఆర్టీ సొసైటీ సీఈవో హేమలత రాణి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చిరామ్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్లు శేషుబాబు కానూరి, శాంతి, ఎన్నారై టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రాధాకృష్ణ రవి, ఎన్నారై టీడీపీ కువైట్ విభాగం అధ్య క్షుడు నాగేంద్రబాబు అక్కిలి, ఎన్నారై మురళీ రాపాక, పలువురు ఎన్నారైలు, నాయకులు పాల్గొన్నారు.



## పల్లాను కలిసిన నాయకులు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రజావేదిక కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్య లో హాజరై తమ సమస్యలు వినిపించారు. సంఘటిత శక్తే పార్టీ బలమని, ప్రతి కార్యకర్త వెంటే నిలబడి సమస్యల పరిష్కారానికి పాటుపడతామని పల్లా స్పష్టంచేశారు.



# ప్రజారోగ్య విభాగం కొత్త డైరెక్టర్‌గా పద్మ శశిధర్

- మరో 32మంది వైద్య సిబ్బంది బదిలీ
- వైద్య సేవల కొనసాగింపు, వైద్య విద్యా బోధన, పరిపాలనా అవసరాల మేరకు బదిలీలు
- ముగ్గురు జిల్లా కలెక్టర్ల వినతిమేరకు ఇటీవల బదిలీ అయిన ఆరుగురి కొనసాగింపు

అమరావతి (చైతన్య రథం): వైద్యారోగ్య మంత్రిత్వశాఖలోని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం కొత్త డైరెక్టర్‌గా డాక్టర్ పద్మ శశిధర్ నియమితులయ్యారు. రాజమహేంద్రవరంలో రీజనల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈమెను ప్రస్తుత డిపిహెచ్ డాక్టర్ పద్మావతి స్థానంలో నియమించారు. పరిపాలన అవసరాల మేరకు వచ్చిన బదిలీ ప్రతిపాదనల్లో భాగంగా ఈ నియామకాన్ని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ఆమోదించారు. తక్కువ వైద్య సిబ్బంది ఉన్న కొన్ని ఆసుపత్రుల్లో తగుస్థాయిలో వైద్య సేవల కొనసాగింపు, వైద్య విద్యా బోధన అవసరాలు, పాలన సౌలభ్యం నిమిత్తం ఇటీవల జరిగిన బదిలీలకు అదనంగా మరో 32మంది వైద్య సిబ్బంది బదిలీని మంత్రి ఆమోదించారు. ఇందులో పాడేరు ప్రభుత్వ కళాశాలలో గతేడాది నియమించబడి, వారికిచ్చిన హామీమేరకు వారి పూర్వ స్థానాలకు బదిలీ చేశారు.

అనంతపురం, బాపట్ల మరియు విజయనగరం జిల్లా కలెక్టర్ల వినతి మేరకు ఇటీవల బదిలీ అయిన ఆరుగురు వైద్యుల్ని వారి పూర్వ స్థానాల్లోనే కొనసాగించేందుకు మంత్రి ఆమోదం తెలిపారు. అనంతపురం జిల్లాలోనే వంద పడకల రాయదుర్గం ఏరియా ఆసుపత్రిలో 23మంది వైద్యులకుగాను ఆరుగురే పనిచేస్తున్నారు. వీరిలో ఇటీవల ముగ్గురు బదిలీకాగా ఆయా పోస్టుల్లో పనిచేసేందుకు ఎవరూ ముందుకు రానందున వారిని కొనసాగిస్తున్నారు. చీరాల ఏరియా ఆసుపత్రిలో ఐదేళ్లకు మించి పనిచేస్తున్న ఇద్దరు వైద్యులు బదిలీకాగా.. ఆయా స్థానాల్లో పనిచేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో వారిద్దర్నీ కొనసాగిస్తున్నారు. విజయనగరం జిల్లాలోనే గిరిజన ప్రాంతంలో ఉన్న సాలూరు ఏరియా ఆసుపత్రిలో బదిలీ అయిన ఒక డాక్టర్‌ని స్థానిక అవసరాల మేరకు కొనసాగించాల్సి వచ్చింది.

డిఎంఇ పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో రేడియోథెరపీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకృష్ణప్రకాశ్ తప్పనిసరి బదిలీల్లో భాగంగా రాజమహేంద్రవరానికి మారారు. కానీ కర్నూలులో ఆ స్థానానికి ఎవరూ ముందుకు రాలేదు. ఈ కారణంగా కర్నూలులోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌కు డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ శ్రీకృష్ణ ప్రకాశ్‌ను కర్నూలులోనే కొనసాగించాల్సిన అవసరం ఏర్పడింది. ఈనెల 19 వరకు జరిగిన బదిలీలకు సంబంధించి జారీ అయిన ఆదేశాల్లో కౌన్సిలింగ్‌లో తీసుకున్న నిర్ణయానికి భిన్నంగా ఉత్తర్వులు జారీ అయినందున రెండు సవరణలు అవసరమయ్యాయి. మరో పదిమంది అధ్యాపకులు స్లైడింగ్ కౌన్సిలింగ్ అనంతరం ఏర్పడిన ఖాళీలమేరకు చేసుకున్న దరఖాస్తులను మంత్రి ఆమోదించారు.

### విజయవాడ, గుంటూరు నగరాలకు కొత్త వైద్యాధికారులు

పరిపాలన అవసరాల కారణంగా చేసిన బదిలీల్లో భాగంగా విశాఖపట్నం ప్రభుత్వ మానసిక వ్యాధుల ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ ఎం హైమావతిని అనకాపల్లి డిఎంహెచ్వోగా నియమించారు. గుంటూరు నగర పాలక సంస్థలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ పి అమృతం జాన్‌ను ఏలూరు జిల్లా డిఎంహెచ్వోగానూ, ప్రస్తుతం ఆ స్థానంలో ఉన్న డాక్టర్ మాలినిని గుంటూరు నగర పాలక సంస్థకు మార్చారు. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె అర్జున్‌రావును విజయవాడ నగర పాలక సంస్థలో ముఖ్య వైద్యాధికారిగా బదిలీ చేశారు. ఈనెల 19న వైద్యారోగ్య శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియ పూర్తికావాల్సివున్నా.. ముఖ్యమంత్రి అనుమతితో ఈ తాజా బదిలీలను చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో మొత్తం 7,099మంది వైద్య సిబ్బంది వివిధ స్థాయిల్లో బదిలీ అయ్యారు.

# అట్టహాసంగా నర్సీపట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం స్వీకరణ కార్యక్రమం



నర్సీపట్నం (చైతన్యరథం): నర్సీపట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బాధ్యతలు అట్టహాసంగా స్వీకరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు హాజరయ్యారు. కమిటీ అధ్యక్షుడిగా గవిరెడ్డి వెంకటరమణ, వైస్ చైర్మన్‌గా కన్నయ్యనాయుడు ప్రమాణం చేశారు. అనంతరం మొత్తం 20 మంది డైరెక్టర్లు సైతం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... మార్కెట్ కమిటీని అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు పాలకవర్గం అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ప్రతి సమావేశానికి కమిటీ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని అన్నారు. మార్కెట్ యార్డును పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, అక్కడి భవనాలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. రెండు నెలల్లో భూసార పరీక్షా కేంద్రం పూర్తిస్థాయిలో పని చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల అవసరాల నిమిత్తం కోల్డ్ స్టోరేజ్, రైతుబజార్, కళ్యాణ మండపం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. కమిటీ స్థలంలో షాపుల నిర్మాణాన్ని ప్రారంభించాలని, ఆదాయాన్ని పెంచుకుంటూ రైతులకు ప్రయోజనాలు కల్పించాలన్నారు. అనధికార వసూళ్ల నియంత్రణ కోసం చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు రుణాలు తీసుకునే సమయంలో బీమా చేయించుకోవడం తప్పనిసరి కాబట్టి, పంటల బీమా లాంటి విషయాలపై అవగాహన కల్పించాలని అన్నారు. రైతులకు ఉపయోగపడే నూతన యంత్రాలను ప్రదర్శించేందుకు ప్రదర్శనశాలను నర్సీపట్నం మార్కెట్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అవి కొనుగోలు చేసిన రైతులకు బ్యాంకుల ద్వారా లోన్లు, ప్రభుత్వం నుండి సబ్సిడీలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ... గత ఐదేళ్లలో మార్కెట్ యార్డును పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పులు కూడా తమ అనుచరులకే మంజూరు చేశారని విమర్శించారు. నూతన పాలకవర్గం మాత్రం రైతులకు అవసరమైన రుణాలు, వ్యవసాయ మిషన్ల కొరకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు తమ బ్యాంకు ఉంటుంది అని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ... తన పదవీకాలంలో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తనపై పెట్టిన బాధ్యతను నిలబెట్టుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కాశినాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర, జడ్పీటీసీ రమణమ్మ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వ్యవసాయ శాఖ ఏడి శ్రీదేవి, ఆర్డీఓ వివి రమణ, ఎమ్మార్వో రామారావు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది ప్రభుత్వ పాలనపై మంత్రి అచ్చెన్న ఆరా

**•సామాన్యుడి మనోభావాన్ని తెలుసుకున్న అమాత్యుడు... టీ దుకాణదారుడితో మాటమంతి**

పార్వతీపురం (చైతన్యరథం): సామాన్యుడి మనోభావాలు తెలుసుకోవాలన్న ఆలోచనతో మన్యం జిల్లా పార్వతీపురం పర్యటన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తిరుగు ప్రయాణంలో ఆమదాలవలస నియోజకవర్గం, బూర్జ మండలం, మదనాపురం కూడలి వద్ద టీ దుకాణంలో సామాన్యులతో మాట్లాడారు. మంత్రి హోదాను మరిచి సామాన్య వినియోగదారుడిగా టీ దుకాణం వద్ద కూర్చున్న మంత్రి అచ్చెన్న టీ తాగుతూ యజమానితో మాటామంతి కలిపారు. ఆయన జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్న అచ్చెన్నకు అతని మనోభావాన్ని కూడా తెలుసుకోవాలన్న ఆలోచన మనసులో మెదిలింది. దీంతో మాట మంతి కొనసాగిస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అందిస్తున్న సంక్షేమం అభివృద్ధిపై మంత్రి ఆరా తీశారు. టీ దుకాణం యజమాని ఏడాది పాలనపై తన మనోగతాన్ని తెలుపుతూ కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తపరిచాడు.



# గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్... ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం



సాలూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపడుతున్న ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భూవివాదాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు, మరియు ఇతర పౌర సమస్యలకు సంబంధించి పలువురు తమ అభ్యర్థనలు సమర్పించారని, ప్రజల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని, పారదర్శకమైన మరియు ప్రజా పరిపాలనకు నిబద్ధతతో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని, సమస్యల పరిష్కారానికి తోడ్పడ్డారు. వివిధ సంక్షేమ పథకాలకు లబ్ధిదారులు, సంధ్యారాణి గారి చొరవను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందింది. ఇది ప్రజలకు న్యాయం అందించేలా, మంచి పాలన అందించేలా ఉపయోగపడుతోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విశాఖలో జగన్నాథ రథయాత్ర

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జగన్నాథ రథయాత్రను ఘనంగా నిర్వహించారు. విశాఖలోని వన్ టౌన్ పరిధిలో ఉన్న జగన్నాథస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర.. జగదాంబ సెంటర్ చౌల్ట్రీ వరకు కొనసాగింది. యాత్రలో భారీగా భక్తులు హాజరయ్యారు. మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలు, కోలాటాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకలో విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు వంశీ, గణబాబు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట (చైతన్యరథం): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నరసన్నపేటలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నది చెంత ఉన్నా సాగునీటి ఏటా ఇబ్బంది పడుతున్నామని ఉలకాం రైతులు విన్నవించారు. ఓపెన్‌హెడ్ చానళ్లను ఆధునికీకరించాలని రైతులు కోరారు. నాలుగు మండలాలు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.



# ప్రజా సమస్యలపై అధికారుల సమక్షంలో తక్షణమే పరిష్కారం

**•స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తెస్తే సమస్య పరిష్కరించే విధంగా అధికారుల సమక్షంలో చర్యలు చేపడతామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజాదర్బార్‌కు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, శ్రీకాకుళం గార మండల ఆఫీస్ కార్యాలయ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతులు అందజేశారు.

# కలెక్టర్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు : బేబీ నాయన



బొబ్బిలి (చైతన్యరథం): నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై కలెక్టర్ అంబేద్కర్‌తో చర్చించినట్లు ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి, సమస్యలు వివరించామన్నారు. బొబ్బిలి-రామభద్రపురం- పార్వతీపురం రహ దారిలో గొర్లెసీతారాంపురం, పాతబొబ్బిలి దగ్గర దారుణంగా పాడైన రోడ్ల మరమ్మ తుకు మంజూరు చేసిన రూ.10లక్షల నిధులు విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరామన్నారు. పారాది గ్రామంలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరామని చెప్పారు. బుడా పరిధిలో పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. కొన్ని అంశాలకు సంబంధించి అధికారులకు అక్కడికక్కడే కలెక్టర్ ఆదేశాలిచ్చారని బేబీనాయన, తెంటు తెలిపారు.

**ఎవరైనా మనకిచ్చేది తాత్కాలికమైనది, కృషితో మనం సంపాదించుకొనేది శాశ్వతం - మహాత్మాగాంధీ**

# ఐదేళ్ల పాలనలో విధ్వంసకర పరిపాలనతో

## ఏపీని నష్టపరిచారు : రామ్మోహన్‌నాయుడు




శ్రీకాకుళం (చైతన్యరథం): సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వ పరిపాలన బ్రహ్మాండంగా ఉందని.. తాము గర్వంగా చెబుతున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉద్ఘాటించారు. తల్లికి వందనం నుంచి బ్రహ్మాండమైన స్పందన తమ ప్రభుత్వానికి వచ్చిందని తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులకు, అలానే ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు సర్వీసు కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. ప్రజలు అన్నివిధాలుగా కూటమి ప్రభుత్వానికి సహకరిస్తున్నారని.. అదే తమకు శ్రీరామరక్ష అని అభివర్ణించారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు... వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు జగన్‌కి అధికారం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. విధ్వంసకర పరిపాలనతో ఏపీని చాలా నష్టపరిచారని మండిపడ్డారు. ఏపీని ఆర్థిక వలయంలోకి నెట్టేశారని విమర్శించారు. అసభ్యకరమైన పదాలతో అసెంబ్లీని భ్రష్టు పట్టించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఫైర్ అయ్యారు. గత ఐదేళ్లు వైసీపీ నేతలు ఎన్నో అరాచకాలు సృష్టించారని రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజే ప్రజావేదికను కూల్చేసి పరిపాలన మొదలుపెట్టారని ధ్వజమెత్తారు. దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేశారని దుయ్యబట్టారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని నిప్పులు చెరిగారు. ఇంకా నరికేస్తాం, పొడిచేస్తాం, చంపేస్తాం అని చెప్పి లా అండ్ ఆర్డర్ సమస్యను క్రియేట్ చేయడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు చేసిన అరాచకాలకు ప్రతి దానికి తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని తెలిపారు రామ్మోహన్ నాయుడు. వైసీపీ నేతల మాయమాటలు నమ్మరు.. 'పోలీసుల కార్ల మీద ఎక్కి డాన్సులు చేయడం, వారిపైన రాళ్లు విసరడం, పోలీసులను రెచ్చగొట్టే విధంగా లా అండ్ ఆర్డర్ సమస్య క్రియేట్ చేశారు. అన్ని వాళ్లే చేసి తిరిగి మళ్లీ ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ వద్దకు వెళ్లడం ఎంత విడ్డూరం. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వం చాలా కఠినంగా ఉంటుంది. వారు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మరు. వైసీపీ నేతలు ఎన్ని విధాలుగా కుట్రలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. సింగయ్య మృతికి జగనే కారణం. సింగయ్య మృతికి జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి. కనీసం మృతిచెందిన కార్యకర్త కుటుంబాన్ని మానవత్వంతోనైనా పరామర్శించే ఉద్దేశం జగన్‌కి ఉండదా. మృతదేహాలతో రాజకీయం చేయడమనేది వాళ్లకు వెన్నతో పెట్టిన విద్య. శవాలపైన చేసే నీచ రాజకీయాలు దయచేసి మానుకోవాలి' అని రామ్మోహన్ హితవు పలికారు.

## కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదు : మంత్రి గొట్టిపాటి

విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు.



మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

### కేంద్ర పథకం కింద రూ.10 లక్షలు

## దేశంలోనే తొలి చెక్కు అందుకున్న ఏపీ మహిళ

రాజమహేంద్రవరం (చైతన్యరథం): మిషన్ వాత్సల్య – పీఎం బాల సంరక్షణ యోజన'కు సంబంధించి దేశంలోనే తొలి చెక్కును తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన సుమామణి అందుకున్నారు. కరోనా సమయంలో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు ప్రధాని ప్రకటించిన ఈ పథకం ద్వారా రూ. 10 లక్షల్ని ఫిక్సడ్ డిపాజిట్ చేశారు. సంబంధిత వ్యక్తులకు 23 ఏళ్లు నిండిన తర్వాత సొమ్మును అందిస్తారు. సుమామణి చిన్నప్పుడే తండ్రిని కోల్పోయారు. 19 ఏళ్ల వయసులో కరోనా రెండోదశలో తల్లినీ కోల్పోయారు. అలా పీఎం కేర్ పథకానికి ఎంపికైన ఈమెకు ఇటీవల 23 ఏళ్లు నిండటంతో చెక్కును అందించారు. కార్యక్రమంలో రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కలెక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు. పీఎం కేర్ రూ.10 లక్షల చెక్కుతో పాటు దానికి వడ్డీగా వచ్చిన మరో రూ.10 లక్షలు కలిపి మొత్తం రూ.20 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.




కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు మిషన్ వాత్సల్య – పీఎం బాల సంరక్షణ యోజన పథకం అండగా నిలుస్తోంది. ఇలా దేశ వ్యాప్తంగా 19 మంది తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు లబ్ధిని అందుకుంటున్నారని, ఏపీ నుంచి సుమామణి లబ్ధిని అందుకున్నారు. సుమామణి సైతం వచ్చిన డబ్బును తన బిడ్డకోసం ఉపయోగించుకుంటానని చెప్పటం సంతోషకరంగా ఉందని, సుమామణికి అభినందనలు తెలియజేస్తున్నాను." అని ఎంపీ పురందేశ్వరి అన్నారు.

## ఇస్కాన్ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఇస్కాన్ ఆధ్వర్యంలో స్థానిక జెఎన్ రోడ్డులోని రామాలయం సెంటర్ నుంచి జరిగిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి మూలవిరాట్ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జగన్నాథస్వామి రథయాత్రకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కుంభమేళ తరువాత అత్యంత ప్రాచీన ఉత్సవం ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర అని అన్నారు. ప్రతియేటా పూరీలో జగన్నాథస్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతుందని... ఇస్కాన్ మందిరంలో కూడా జగన్నాథస్వామి కొలువై ఇక్కడ కూడా 2004 నుంచి ప్రతియేటా రథయాత్ర నిర్వహించడం మన నగరానికి ఎంతో గర్వకారణమన్నారు. సాధారణంగా రథయాత్ర అంటే ఉత్సవ మూర్తులను ఊరేగిస్తారని... అయితే జగన్నాథస్వామి రథయాత్రలో మూలవిరాట్టును ఉంచి మందిరానికి రానివాళ్ళ కోసం స్వామి వారే స్వయంగా బయటకు వచ్చి దర్శన భాగ్యం కల్పించడమే జగన్నాథ రథయాత్ర ప్రత్యేకత అని అన్నారు.

## గత పాలకులు చెత్తపై పన్నులేస్తే.. చంద్రబాబు చెత్తనుంచి సంపద సృష్టిస్తున్నారు

### అక్టోబర్ నాటికి రాష్ట్రంలోని డంపింగ్ యార్డులన్నీ పచ్చదనంతో కళకళలాడాలన్న సీఎం ఆదేశం : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): గత పాలకులు చెత్తపై పన్నులేసి ప్రజల్ని దోచుకుంటే.. చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తూ, ప్రజలకు ఆదాయం వచ్చేలా చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. ఆర్వీఆర్ జేసీ కళాశాల యాజమాన్యం.. ఏపీ పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన జాతీయస్థాయి ఏఐ హ్యాకథాన్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, కార్యక్రమానంతరం సమీపంలోని వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్‌ను పరిశీలించి చెత్త నిర్వహణపై అధికారులకు పలు కీలకసూచనలు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. డంపింగ్ యార్డ్ ల నుంచి తరలించే చెత్తను తడి...పొడి గా వేరుచేసి విద్యుత్ ఉత్పత్తితోపాటు.. సేంద్రీయ ఎరువు తయారీ విధానాల్ని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారని ప్రత్తిపాటి తెలిపారు. రోజుకి 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారన్నారు. అక్టోబర్ నాటికి రాష్ట్రంలోని డంపింగ్ యార్డ్‌ల్లో ఎక్కడా చెత్త కుప్పలు కనిపించడానికి వీల్లేదన్న ముఖ్యమంత్రి.. వాటిని సుందరీకరించి ప్రజలకు మంచి ఆహ్లాదాన్ని అందించే పార్కుల్లా తీర్చిదిద్దాలని అధికారుల్ని ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకులు చెత్తపై పన్నులేసి ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తే, చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తూ ప్రజలకు పంచుతున్న తీరు ఆయన ఆలోచనావిధానం.. గొప్ప పనితీరుకు నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

## మినీ పారిశ్రామికవాడల ఏర్పాటుకు యోచన : యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల్లోనూ మినీ పారిశ్రామికవాడల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలోని గాంధీ, బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావుల కాంస్య విగ్రహాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణారావు, డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్ రావులతో కలిసి శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉంగుటూరు విజయవాడ రూరల్ మండలంలో పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించి వాటి వివరాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి అయనతో చర్చించి ఈరెండు మండలాల్లోను మినీ పారిశ్రామికవాడలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా మల్లవల్లి పారిశ్రామికవాడ విస్తరణ కోసం పక్కనే ఉన్న 470 ఎకరాల అసైన్డ్ భూమును సేకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వీరపనేనిగూడెంలో పరిశ్రమల ఏర్పాటుకు మరో 49 ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో ప్రధాన కోడలిగా ఉన్న గాంధీ బొమ్మ సెంటర్‌ను అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరించి డివైడర్ పై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, మూడు బొమ్మల సెంటర్‌లో రహదారికి అడ్డుగా ఉన్న మాజీ ప్రధాన మంత్రుల విగ్రహాలను పక్కకు జరిపి ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కనే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే చెప్పామని దీనిపై గ్రామపంచాయతీ తీర్మానం కూడా చేశామన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

- అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని మార్కాపురం రోడ్డులో గల రంగస్వామి ప్లాస్టిక్ వర్క్ వెంకటేశ్వర ట్రేడర్స్ (ప్లాస్టిక్ వ్యర్థాల గోదాము)లో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అధికారులతో కలిసి సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు తమని ఆదుకోవాలంటూ విలపిస్తూ చీఫ్ విప్ జీవి వద్ద మొరపెట్టుకున్నారు. ప్లాస్టిక్ చెత్త సేకరించే కంపెనీలో అగ్నిప్రమాదం జరగటం బాధాకరమని, ఇండస్ట్రీ యజమాని నెమలయ్య కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ వలన ప్లాస్టిక్ వర్క్ స్టేటస్‌లో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగి ప్లాస్టిక్ భారీగా ఖాళీ బూడిద తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అగ్ని ప్రమాదం సంఘటన వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి యజమానికి అండగా నిలిచి ఆదుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాల గోదాములు, కొన్ని పరిశ్రమలకు సంబంధించిన స్టాక్ పాయింట్ల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల కంపెనీలో అగ్నిప్రమాదం సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక దళం హుటాహుటిన సంఘటన ప్రాంతానికి చేరుకొని నరసరావుపేట, కురిచేడు నుంచి అగ్నిమాపదలాలని పిలిపించి మంటలను అదుపు చేసిన ఫైర్ అధికారులను సిబ్బందిని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో అక్కడ చేరుకొని నీటి ట్యాంకర్లను తెప్పించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసిన కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను ఆయన అభినందించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# అట్టహాసంగా ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవం

- మంత్రి సమక్షంలో శాప్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా నియమితులైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... "రాష్ట్రంలో క్రీడా అభివృద్ధి, యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం, శారీరకంగా దృఢమైన సమాజ నిర్మాణం మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్‌లో భాగంగా 2014-2019 మధ్య ఖరారు చేసిన ప్రణాళికల ద్వారా ఆంధ్రప్రదేశ్ క్రీడారంగానికి పునాదులు పడ్డాయని, అదే మార్గంలో నేటి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రానికి అవసరమైన గేమ్ ప్రాజెక్టులకు కేంద్రాన్ని అభ్యర్థించిన విషయాన్ని గుర్తు చేస్తూ, శాప్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కలసి గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి జిల్లాలో క్రికెట్ స్టేడియంలు నిర్మించేందుకు కృషి జరుగుతోందని, విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే క్రీడా మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, పలు కార్పొరేషన్ చైర్మన్లు హాజరై, నూతన డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు. శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ, "క్రీడల్లో రాజకీయాలకు స్థానం లేదు. అభివృద్ధే లక్ష్యం. ప్రతి డైరెక్టర్ సమర్థంగా పనిచేసి యువత భవిష్యత్తు తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలి" అని సూచించారు.

# పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం): మండలం అచ్చమ్మపాలెం గ్రామం నందు గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే చదలవాడను గ్రామ నాయకులు ఘనంగా స్వాగతించారు. గ్రామంలో నాయకులతో కలిసి ప్రతి ఇంటికి తిరిగారు. గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల గురించి అడిగి తీసుకున్నారు. ప్రభుత్వం రైతులకు రాయితీ ద్వారా అందించే విత్తనలను రైతులకు అందించారు. అదేవిదంగా రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిచబోతున్నారని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించనున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పటైనా తర్వాత సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో పల్లెనిద్ర చేశారు.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం

- రూ.1.39 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ సంపత్ నగర్ ఎక్స్టెన్షన్ కొబ్బరితోట మెయిన్ రోడ్డు నందు 99.85 లక్షలతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లకు, 22వ డివిజన్‌లోని శ్రీనివాసరావు పేట మాచర్ల బజార్ నందు 22.50 లక్షలతో సీసీ డ్రైన్లు, కల్వర్టు నిర్మించుటకు మరియు శ్రీనివాసరావుపేట రిజర్వాయర్ ప్రాంగణంలో 17 లక్షలతో ప్రహరీ గోడ మరియు టాయిలెట్స్ నిర్మించుటకు మొత్తం రూ.1.39కోట్ల అంచనాలతో నిర్మించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... నియోజకవర్గంలో ఎప్పటి నుంచో అభివృద్ధికి నోచుకొని డివిజన్లపై దృషిపెట్టి అభివృద్ధి పనులు చేస్తున్నామని, పేదవారు ఎక్కువగా నివసించే కొబ్బరితోట ప్రాంతంలో కనీసం రోడ్లు, డ్రైన్లు కూడా గత ప్రభుత్వం వేయలేదన్నారు. శ్రీనివాసరావుపేట చిన్నపాటి వర్షానికి మునిగిపోతాయని, గడిచిన 5 ఏళ్లలో ఇక్కడ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తాము అధికారంలో వచ్చిన తరువాత 22 డివిజన్‌లో లక్షలాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, మాచర్ల బజార్, శ్రీనివాసరావుపేట రిజర్వాయరు ప్రాంతంలో 17లక్షలతో ప్రహరీగోడ మరియు టాయిలెట్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు.

### వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు 4రోజులు ముందుగా రేషన్ బియ్యం

జూలై నెలకు సంబంధించిన 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ జూన్ 26 నుండి ప్రారంభించటం జరిగిందని, వృద్ధులు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం జూన్ నెలలో ప్రత్యేక చర్యలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో పరుగులు పెడుతున్న పారిశ్రామికరంగం

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు దిశగా కూటమి ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఏపీఐడిసి కార్యాలయంలో చైర్మన్ డేగల ప్రభాకర్ అధ్యక్షతన కార్పొరేషన్ బోర్డ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసునందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు విషయాల పై సుదీర్ఘంగా చర్చించారు.కార్పొరేషన్ పురోగతి కోసం కావాల్సిన పలు సూచనలను చైర్మన్ సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ నూతన పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అనేక రకాల రాయితీలను కల్పిస్తుందన్నారు.ఏపీఐఐసి, యం.యస్.యం.ఈలతో సమన్వయం చేసుకొని పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. యం.యస్.యం.ఈ పార్కులను అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని అన్నారు.సంస్థాగతంగా ఉన్నటువంటి సమస్యలను అధిగమించి కార్పొరేషన్ ను ముందుకు తీసుకెళ్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. కార్పొరేషన్‌కు ప్రస్తుతం తగినంత సిబ్బంది కూడా లేరని, ఉదోగులను త్వరితగతిన భర్తీ చేస్తామన్నారు.

# అంగన్వాడీల మరింత బలోపేతం : ఎమ్మెల్యే నసీర్

- చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం సక్రమంగా అందాలి



గుంటూరు (చైతన్యరథం): అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక పొత్తూరువారితోట 3వ లైన్ గవర్నమెంట్ ఉర్దూ అంగన్వాడీ స్కూల్ (బావుడి స్కూల్)లో ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అంగన్వాడీలను సీఎం చంద్రబాబు నాయుడు పటిష్టంగా మారుస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టిక ఆహారంతోపాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. రాబోయే ఏడాది కాలంలో అంగన్వాడీ కేంద్రాలలో మరికొన్ని సౌకర్యాలు కల్పిస్తామని, వీటి ద్వారా ప్రజలకు మరింత సేవలందేలా చూస్తామని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల అవసరమని తెలిపారు. ఈ క్రమంలో తొమ్మిది సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందిస్తూ వారికి అందాల్సిన పౌష్టికాహారాన్ని క్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పరంగా సరుకులు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని అంగన్‌వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై అంగన్వాడి కార్యకర్తలు అన్ని సౌకర్యాలు బాగున్నాయని స్పష్టం చేశారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో రాష్ట్రానికి పూర్వవైభవం

## విక్రమ సింహపురి యూనివర్సిటీలో జరిగిన జాబ్ మేళాలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విక్రమ సింహపురి యూనివర్సిటీ, (చైతన్యరథం): ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో రాష్ట్రానికి పూర్వవైభవం రానున్నదని అది

విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమయిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, యూనివర్సిటీ సహకారంతో సోమిరెడ్డి ఫౌండేషన్ చేపట్టిన జాబ్ మేళా విజయవంతం కావడం ఆనందంగా ఉందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 34 కంపెనీలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళాకు 1403 మంది హాజరుకావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రముఖ కంపెనీలు రావడం శుభపరిణామమన్నారు. శుక్రవారం 438 మందికి ఉద్యోగాలు ఖరారయ్యాయని, మరో 106 మంది షార్ట్ లిస్ట్‌లో ఉన్నారని వెల్లడించారు.



ప్రస్తుతం అవకాశం రాని వారికి కూడా వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సోమిరెడ్డి ఫౌండేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ఉద్యోగంలో చేరితే యువత జీవితం మారిపోయినట్టేనన్నారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, జాబ్ మేళాలతో రాష్ట్రానికి మళ్లీ పూర్వవైభవం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటీ కంపెనీలు రాష్ట్రానికి తరలి వస్తున్నాయన్నారు. ఏడాది పాలనలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలతో ఎంఓయూలు జరిగాయన్నారు.

సిలికాన్ వ్యాలీ మాదిరిగా రూ.6 వేల కోట్లతో క్వాంటమ్ వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నారన్నారు. విజనరీ లీడరైన చంద్రబాబు నాయుడికే ఇలాంటి ఆలోచనలు వస్తాయన్నారు. హైటెక్ సిటీ నిర్మాణంతో ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా చేసిన ఉమ్మడి ఏపీ సీఎంగా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ రోజు ప్రపంచంలోని ఏ మూలకు వెళ్లినా తెలుగు యువతే కనిపిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మళ్లీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ప్రారంభమయ్యే పరిస్థితి రావడం సంతోషదాయకమన్నారు. ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలోని రిలయన్స్ భూముల్లో సోలార్ ప్యానెల్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామంటున్నారని, త్వరగా ఏర్పాటైతే చాలా మందికి ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. మనుబోలు మండలంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు కోసం 60 ఎకరాలకు పైగా భూములను గుర్తించామన్నారు. త్వరలోనే శంకుస్థాపన జరుగుతుందని వెల్లడించారు.

# నిరంతరాయంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళ పంపిణీ

## తాజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి

కోవూరు, (చైతన్యరథం): వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిరంతరం



కొనసాగిస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని వివరించారు. శుక్రవారం కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలకు చెందిన ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో కోవూరు హరిజనవాడకు చెందిన హరి ప్రసాద్‌కు, రూరల్ నియోజకవర్గం కోడూరుపాడుకు చెందిన హరి కృష్ణకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రై సైకిళ్లు అందుకున్న దివ్యాంగులతో ఎమ్మెల్యే ప్రశాంతి కొద్దిసేపు మాట్లాడారు. ట్రై సైకిల్ ఉపయోగించే విధానంపై వారికి వివరించారు. ట్రై సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కోడూరు కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లో మట్టిని పొలాలకు తరలించుకోవచ్చు

## బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడి

పెనుకొండ : ఎరువు కోసం పంట పొలాలకు చెరువులోని మట్టిని తరలించుకోవొచ్చునని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. ట్రాక్టర్ కు కేవలం రూ.3లు మాత్రమే చెల్లించి చెరువు మట్టిని తవ్వుకోవొచ్చునని తెలిపారు. నియోజక వర్గంలోని సాగునీటి కాలువల్లో జంగిల్ క్లియిరెన్స్, మట్టి తవ్వకాలకు రూ.3.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రూ.50 కోట్లతో నియోజక వర్గంలో ఉన్న 26 చెరువులను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గానికి చెందిన అయిదు మండలాల సాగునీటి సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అధికారులతో మంత్రి సవిత శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాయలసీమలో సాగు, తాగునీరు



అందించిన ఘనత కూడా టీడీపీ ప్రభుత్వాలేనన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా డ్రిప్ ఇరిగేషన్ ను ప్రారంభించన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. పంట పొలాలకు ఎరువుగా చెరువుల్లోని మట్టిని తీసుకెళ్లొచ్చునని, ఎవరూ దీన్ని అడ్డుకోరని మంత్రి సవిత స్పష్టంచేశారు. ట్రాక్టర్ కు కేవలం రూ.3లు మాత్రమే చెల్లించి చెరువులో మట్టిని తవ్వుకోవొచ్చునన్నారు.

### జంగిల్ క్లియిరెన్స్ కు రూ.3.50 కోట్లు

నియోజక వర్గంలోని పంట కాలువల్లో జంగిల్ క్లియిరెన్స్ కు కూటమి ప్రభుత్వం రూ.3.50 కోట్లు ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రూ.50 లక్షలు ఇప్పటికే మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో పంట కాలువల్లో జంగిల్ క్లియిరెన్స్ తోపాటు నీరు సాఫీగా ప్రవహించేలా మట్టి కూడా తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నిధుల వినియోగానికి జీఎస్టీకి సంబంధించి సమస్య తలెత్తిందని, కొద్దిరోజుల్లోనే సమస్య పరిష్కారమై పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

రూ.50 కోట్లతో చెరువు అభివృద్ధి

ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో ప్రతి నీటి బొట్టునూ రైతులకు అందజేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా పెనుకొండ నియోజక వర్గంలో 26 చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.50 కోట్లు ఇవ్వనుందన్నారు. ఈ నిధులతో చెరువులతో పాటు రిజర్వాయర్ల నుంచి చెరువులకు నీరందించే కాలువులను సైతం అభివృద్ధి చేయనున్నామన్నారు.




# ఇక యంత్రాలతోనే రోడ్ల సుభ్రత

## పురపాలక మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): రోడ్ల సుభ్రత ఇక యంత్రాలతోనే చేపట్టాలని నిర్ణయించినట్టు రాష్ట్ర పురపాలక పట్టణాభి వృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా నెల్లూరు సిటీకి 28 స్వీపింగ్ మిషన్ వాహనాలు తెప్పించామని వెల్లడించారు. 7 వ డివిజన్ స్టోన్ హౌస్ పేటలో స్వీపింగ్ వాహనాన్ని మంత్రి నారాయణ ప్రారంభించారు. డెమో వాహనాన్ని నడిపి ట్రయిల్ రన్ నిర్వహించారు. కోటి పదిలక్షల విలువ కలిగిన స్వీపింగ్ మిషన్ వాహన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ భాగస్వామ్యంతో కార్పొరేషన్ కొనుగోలు చేసిందని మంత్రి వెల్లడించారు. దాంతో కార్పొరేషన్‌లో స్వీపింగ్ మిషన్ వాహనాల సంఖ్య 28 కి చేరింది. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రధాన వీధుల్లో మాన్యువల్ స్వీపింగ్ కి ఇక స్వస్తి పలకనున్నామని తెలిపారు. రోడ్ల శుభ్రతను మెరుగు పరిచేందుకు మిషన్ స్వీపింగ్‌పై దృష్టిపెట్టామన్నారు. క్లీనింగ్ మిషన్ల ద్వారా 49 రోజుల్లో నెల్లూరులో దుమ్ము లేకుండా చేస్తామన్నామన్నారు. అవసరాన్ని బట్టి విడతల వారీగా స్వీపింగ్ మిషన్ వాహనాల సంఖ్యను పెంచుతామని తెలిపారు. రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీల్లో స్వీపింగ్ మిషన్స్ అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అనంతరం అయన పక్కనే ఉన్న బీవీఎస్ మున్సిపల్ హైస్కూల్‌ను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అదనపు గదులు నిర్మించి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. యువనేత, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని తెలిపారు. తొలుతగా మూతపడ్డ వీఆర్సినీ అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసామని, పేదపిల్లలకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. 125 మున్సిపాలిటీల్లో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తామన్నారు. వీఆర్సీలో మిగిలిపోయిన ఫర్నిచర్‌ని బీవీఎస్ ప్రభుత్వ స్కూల్‌కు అప్పచెప్పమని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధమాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మం గుప్తా, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.





# కోనేరు ఆధునీకరణ పనులు ప్రారంభం

## ఎరిక్సన్ బాబు చొరవపై పట్టణ ప్రజలు హర్షం

యర్రగొండపాలెం పట్టణంలో అధ్వానంగా ఉన్న పురాతన కోనేరు కు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గత 30 సంవత్సరాలుగా ఈ కోనేరును ఎవరు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలోనే ఈ కోనేరు యర్రగొండపాలెం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎరిక్షన్ బాబు గారు తెలిపారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఆలయాల కమిటీ సభ్యులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అన్నపూర్ణాంధ్ర సాధనే సీఎం చంద్రబాబు లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖ బోర్డ్ చైర్మన్ వెంకటశివుడు




అనంతపురం, (చైతన్యరథం): అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, మహిళల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ వినోద్ కుమార్‌బీ ఎస్పీ జగదీష్, అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖ బోర్డ్ చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఎక్సైజ్ శాఖ అధికారులు ఆరోగ్యశాఖ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖ బోర్డ్ చైర్మన్ వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయి ఆంధ్రప్రదేశ్ నుండి అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు మొదలు పెట్టారన్నారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న మన రాష్ట్రాన్ని గత వైసీపీ ప్రభుత్వం గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చింద న్నారు. గంజాయి సరఫరాకు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా మార్చారన్నారు.రాష్ట్రంలో మత్తు పదార్థాలకు బానిసై గత అయిదేళ్లలో దాదాపు 1700 మందికి పైగా యువత ఆత్మహత్యలకు పాల్పడటం విచారకరమన్నారు.ఈ డ్రగ్స్, గంజాయి వ్యాప్తిని అరికట్టేందుకే చంద్రబాబు నాయుడు ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ విభాగం గంజాయి సాగు, రవాణా, వినియోగం సహాయ ప్రతి దశలో నిఘా పెట్టి నేరస్తులకు కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారులు కూడా యువతను డ్రగ్స్, గంజాయికి బానిసలు కాకుండా బాధ్యతగా నడిచేలా చూడాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో పొగాకు అత్యధికంగా పండించే వారన్నారు. వారికి అవగాహన కల్పించి పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలను పండించే విధంగా కూటమి ప్రభుత్వ చర్యలు తీసుకొని పొగాకు సాగు విస్తీర్ణం కూడా తగ్గించాలని నిర్ణయించిందన్నారు. కేవలం 100 ఎకరాల సాగు వరకే ఉండేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు.





#### పుట్టపర్తిలో...

పుట్టపర్తి, (చైతన్యరథం): మాదక ద్రవ్యాల నివారణ, మహిళ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి, సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా ఎస్పీ రత్న, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి, కదిరి ఆర్డీఓలు సువర్ణ, శర్మతో పాటు జిల్లా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాల మత్తులో పడి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు.

# లెక్కలమ్మగా పుట్టపర్తి ఎమ్మెల్యే

### విద్యార్థినుల్లో స్ఫూర్తిని కలిగించిన సింధూర బోధన

నల్లమాడ, (చైతన్యరథం): మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలనుపుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు. అక్కడి పరిస్థితుల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించ వద్దని అధికారులను కోరారు. అనంతరం అక్కడున్న పిల్లలకు లెక్కల పాఠాలను స్ఫూర్తి దాయకంగా చెప్పారు.




# మన ఇంటికి మన ఎమ్మెల్యే ప్రసాద్

### ప్రజా సమస్యలు చెప్పుకుంటున్న ప్రజలు

కదిరి, (చైతన్యరథం): మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు స్ఫూర్తితో కదిరి మున్సిపల్ 20వ వార్డులో, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిపై కదిరి ఎమ్మెల్యేగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి గ్రామాల వారీగా చేస్తున్న కార్యక్రమాలపై వివరిస్తున్నారు. ప్రజల నుంచి తమ దృష్టికి వచ్చిన పిర్యాదులు, సమస్యలపై ఇంటి ఇంటికి వెళ్ళి అప్యాయంగా పలకరిస్తూ ప్రజల కష్ట నష్టాలను అడిగి తెలుసుకుంటున్నారు. పరిష్కారం అయ్యే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు,అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# పరిశ్రమల స్థాపన.. ఉద్యోగాల కల్పన

### సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెల్లడి

మడకశిర, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశీస్సులతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మెగా జాబ్ మేళా జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో మడకశిరలో నాలుగు మెగా జాబ్ మేళాలు జరిగాయని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకు వెళుతోందన్నారు. మెగా జాబ్ మేళా ద్వారా నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదా అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉద్యోగ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కంపెనీలు రాష్ట్రానికి తీసుకొస్తున్నారన్నారు. మడకశిర నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు కానున్న తరుణంలో నిరుద్యోగ యువతీ యువకులకు మడకశిర పట్టణం డిగ్రీ కళాశాలలో శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో ఉన్న 20 లక్షల యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 8 లక్షల ఉద్యోగాల నియామకం కోసం పరిశ్రమలు ఏర్పాటు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కుంచితీగ వక్కలిగ సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, మెంబర్లు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# సీఎం జిల్లా పర్యటన ఏర్పాట్ల పరిశీలన



కొత్తచెరువు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ పాఠశాలలో సభా ప్రాంగణాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి. సీఎం వేదిక, విద్యార్థులతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులతో కలసి సహ పంక్తి ఏర్పాట్లను విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు పరిశీలించారు. కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్జెడి శ్యాముల్ కిష్టప్ప అధికారులు ప్రజాప్రతినిధులు , కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేరుశనగ, కంది రైతులకు మార్గదర్శకాలివ్వండి

### అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

రాప్తాడు, (చైతన్యరథం): ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ, కంది పంటలు సాగు చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శుక్రవారం రామగిరి మండలం వెంకటాపురం సమీపంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో కంది పంట సాగును ఆమె ప్రారంభించారు. ఉదయం నుంచి తన వ్యవసాయ క్షేత్రంలో గడిపారు. వేరుశనగతో పాటు కంది పంట సాగు చేయడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో.... రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ పంటలు సాగును పరిశీలించాలన్నారు. ఎప్పటికప్పుడు ఏ పంటలు, ఏ విధంగా సాగు చేసుకోవాలన్నది రైతులకు తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తున్న సమయం, నేల తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ఎప్పుడు విత్తనం వేయాలి.. ఏ రకమైన ఎరువులు వాడాలి వంటి వాటి మీద సూచనలు ఇవ్వాలన్నారు. తన వ్యవసాయ క్షేత్రం పక్కనే రైతు ముత్యాలప్ప సాగు చేసిన బీర, మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించారు. ఎంత మేర పంట సాగు చేశారు.. దిగుబడి ఎలా ఉంది.. గిట్టుబాటు ధరలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. గతంలో వ్యవసాయం వేరుగా ఉండేదని, ఇప్పుడు మారిన పరిస్థితులకు అనుగుణంగా రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.



# సమస్యలు సత్వరం పరిష్కరించండి

### డీడీసీ సమావేశంలో ఎంపీ పార్థసారథి

పుట్టపర్తి, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా, కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాల్లో డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో దిశ చైర్మన్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి జిల్లాలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా, ఎన్‌హెచ్ 44 కొత్తచెరువు పుట్టపర్తి సర్వీస్ రోడ్డు అధ్వానంగా ఉండడంతో త్వరగా పూర్తిచేయాలని సూచించారు. అలాగే పేదలకు హౌసింగ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చేతన్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అధికారులు, దిశ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఐదు పులులు మృతి

**కర్నాటక వన్యధామంలో విష ప్రయోగం**

తమిళనాడు- కేరళ సరిహద్దుల్లోని కర్ణాటక చామరాజనగర జిల్లా హనూరు తాలూకా మలెమహదేశ్వర వన్యధామం పరిధిలో ఐదు పులులు మృతిచెందాయి. గుర్తుతెలియని వ్యక్తులు విషం పెట్టడంవల్లే చనిపోయినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. మృతిచెందిన వాటిలో ఓ తల్లి పులి, నాలుగు కూనలున్నాయి. ఈ ఘటనపై 3 రోజుల్లో దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించామని అటవీ మంత్రి ఈశ్వర ఖండ్రే తెలిపారు.

## భార్య సంపాదిస్తున్నా..
# భర్త భరణమివ్వాల్సిందే..!



విడాకులు పొందిన దంపతుల్లో భార్య ఉద్యోగం చేసి సంపాదిస్తున్నప్పటికీ భర్త ఆమెకు భరణం చెల్లించాల్సి ఉంటుందని బాంబే హైకోర్టు జడ్జి జస్టిస్ మంజుషా దేశ్‌పాండే స్పష్టం చేశారు. భార్య గౌరవప్రదమైన జీవనం కోసం నెలకు రూ.15వేలను భరణం కింద చెల్లించాలంటూ కుటుంబ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేసిన భర్త పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది.భార్య ఉద్యోగం చేస్తూ నెలకు రూ.25వేలు సంపాదిస్తున్నందున భరణం చెల్లించాల్సిన అవసరంలేదన్న భర్త వాదనను తోసిపుచ్చింది. నెలకు రూ.లక్ష సంపాదిస్తున్న భర్తకు ఇతరత్రా ఆర్థిక పరమైన బాధ్యతలేవీ లేవని గుర్తించిన ధర్మాసనం భార్యకు అనుకూలమైన నిర్ణయాన్ని వెలువరించింది.

# అదుపుతప్పిన ఏనుగులు

**అహ్మదాబాద్ జగన్నాథ రథయాత్రలో గందరగోళం**



దేశవ్యాప్తంగా జగన్నాథుడి ఆలయాల్లో రథయాత్రకు సంబంధించిన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఓ ఆలయంలో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తుండగా అపశ్రుతి చోటుచేసుకొంది. రథయాత్రలో ఊరేగింపుగా వచ్చిన 3 ఏనుగులు ఒక్కసారిగా అదుపుతప్పి భక్తులపైకి దూసుకురావడంతో తోపులాట జరిగింది. ఏనుగులు తమపైకి రావడంతో తీవ్ర భయాందోళనకు గురైన భక్తులు వాటినుంచి తప్పించుకోవడానికి పరుగులు తీయడంతో ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో పలువురు భక్తులుగాయపడినట్టు ఆలయ అధికారులు పేర్కొన్నారు. అయితే కొంతసేపటికి పరిస్థితిని అదుపు చేయడంతో రథయాత్రను తిరిగి కొనసాగించినట్టు తెలిపారు. ఉదయం 10-15 గంటల సమయంలో జగన్నాథ రథయాత్ర ఊరేగింపు అహ్మదాబాద్‌లోని ఖాదియాప్రాంతం గుండా వెళ్తుండగా ఒక్కసారిగా ఏనుగులు అదుపు తప్పాయన్నారు. ఈ వేడుకల్లో ఎటువంటి అసాధారణ ఘటనలు జరగకుండా ఉండేందుకు నగరమంతా దాదాపు 23,800 మంది భద్రతా సిబ్బందిని మోహరించినట్టు అధికారులు పేర్కొన్నారు. 16 కిలోమీటర్ల మేర జరిగే రథయాత్రను వీక్షించేందుకు సుమారు 15లక్షలమంది భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో జనసమూహ కదలికలను పర్యవే క్షించడానికి మొదటిసారిగా ఆలయ పరిసర ప్రాం తాల్లో ఏఐ ఆధారిత నిఘాపరికరాలను అమర్చామన్నారు.

# స్వేచ్ఛను తేలిగ్గా తీసుకోవద్దు

**ఢిల్లీలోని ఓ కార్యక్రమంలో జైశంకర్ వ్యాఖ్య**



ఒకే ఒక్క కుటుంబం వల్ల దేశంలో అత్యయిక పరిస్థితి ఏర్పడిందంటూ కేంద్ర మంత్రి జైశంకర్ కాంగ్రెస్‌ను పరోక్షంగా దుయ్యబట్టారు. కుర్చీకోసం వారు ఏదైనా చేస్తారంటూ విమర్శలు గుప్పించారు. ఎమర్జెన్సీ ప్రకటించి 50ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీవల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయిందని జైశంకర్ అన్నారు. స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దనే పాఠాన్ని అత్యవసర పరిస్థితి నుంచి దేశం నేర్చుకుందన్నారు.

అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించారని జైశంకర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ భారత రాజ్యాంగ విలువలను పక్కనపెట్టిందని.. ప్రజల ప్రాథమిక హక్కులు నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పట్లో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయని, సుమారు 1.5 లక్షలమంది జైలు పాలైనట్లు తెలిపారు. అందువల్లే జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా జరుపుకున్నామన్నారు. కొంతమంది వ్యక్తులు రాజ్యాంగాన్ని పట్టుకొని ప్రజల్లో తిరుగుతారే కానీ.. వారి ఉద్దేశాలు మాత్రం రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉంటాయని విమర్శించారు. తాము చేసిన తప్పుల గురించి కాంగ్రెస్ నేతలు ఎప్పుడూ విచారం వ్యక్తంచేయరని.. వారి నిర్ణయాలు తప్పని ఒప్పుకోరని దుయ్యబట్టారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితికి 50 ఏళ్లు పూర్తవడంతో నాటి పరిస్థితులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించినట్టు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా అత్యవసర పరిస్థితికి సంబంధించిన అన్ని చట్టపరమైన రికార్డులను సేకరించి.. భావితరాల కోసం వాటిని భద్రపరచాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు.

## చైనాతో సరిహద్దు ఉద్రిక్తతల పరిష్కారానికి..
# భారత్ 4-పాయింట్ ఫార్ములా



భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనాలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆ దేశ రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్‌జున్‌తో ఆయన భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటం, కొత్త సంక్లిష్టతలు రాకుండా ఉండేందుకు చేపట్టాల్సిన చర్యలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈసందర్భంగా సరిహద్దు ఉద్రిక్తతల పరిష్కారానికి నాలుగు అంశాల ఫార్ములాను రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. 2024లో కుదిరిన బలగాల ఉపసంహరణకు కట్టుబడి ఉండటం, ఉద్రిక్తతలను తగ్గించేందుకు నిరంతర ప్రయత్నాలు, సరిహద్దుల గుర్తింపు-నిర్ధరణ లక్ష్యాలను సాధించేందుకు చర్యలు, విభేదాలను తొలగించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా ప్రత్యేక ప్రతినిధుల వ్యవస్థను కొనసాగించడం వంటి నాలుగు అంశాలతో రాజ్‌నాథ్ సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

ఈ సందర్భంగా పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం అంశాన్నీ రాజ్‌నాథ్ లేవనెత్తారు. ఉగ్రవాదాన్ని అడ్డుకునేందుకు తాము ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టినట్టు చైనా మంత్రివద్ద ఆయన పునరుద్ఘాటించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను రాజ్‌నాథ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. ఈ సమావేశం ఫలప్రదమైనట్టు వెల్లడించారు. ఆరేళ్ల తర్వాత కైలాస మానససరోవర యాత్రను చైనా పునఃప్రారంభిచడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిహార్ ప్రత్యేక మదుబనీ పెయింటింగును చైనా మంత్రికి రాజ్‌నాథ్ కానుకగా అందించారు.

షాంఘై సహకార సంస్థ' (ఎస్సీఓ) సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో పాల్గొనేందుకు రాజ్‌నాథ్ చైనా వెళ్లారు. బుధవారం ఈ సదస్సులో పాల్గొన్న ఆయన.. జాయింట్ డాక్యుమెంట్లో పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను మచ్చుకైనా ప్రస్తావించక పోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించారు. దీంతో ఉమ్మడి ప్రకటన లేకుండానే గురువారం చర్చలు ముగిశాయి.

# వృద్ధాశ్రమంలో అమానుషం

**చేతులు కట్టేసి.. గదుల్లో నిర్బంధించి..**

నోయిడాలోని ఓ వృద్ధాశ్రమంలో దారుణం చోటుచేసుకుంది. ఆదరణ, ఆప్యాయ తతో చూడాల్సిన నిర్వాహకులు.. వృద్ధుల పట్ల అమానుషంగా వ్యవహరించారు. కొందరి చేతులను కట్టేసి ఉంచగా.. మరి కొందరిని బేస్మెంట్ గదుల్లో నిర్బంధించారు. శుభ్రతలేకపోవడంతో మలమూత్ర విసర్జనలతో కూడిన దుస్తులతోనే ఆ అభాగ్యులు కాలం వెళ్లదీస్తున్నట్టు తేలింది. ఈ పరిస్థితులపై సమాచారం అందుకున్న అధికారులు సదరు ఆశ్రమంపై దాడులు నిర్వహించారు.దయనీయస్థితిలో ఉన్న 42 మంది వృద్ధులను రక్షించి అక్కడి నుంచి తరలించే కార్యక్రమం చేపట్టారు.నోయిడా సెక్టార్ 55లోని సీ-5లో ఆనంద్ నికేతన్ పేరుతో ఓవృద్ధాశ్రమం నడుస్తోంది.ఇందులో ఉన్న వృద్ధులు దయనీయస్థితిని ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వచ్చాయి.వీటికి సంబంధించి కొన్నిఫొటోలు,వీడియోలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో స్పందించిన పోలీసులు.. యూపీ మహిళా కమిషన్, రాష్ట్ర సంక్షేమ శాఖ అధికారులసమక్షంలో సదరు ఆశ్రమంపై దాడులునిర్వహించారు. అక్కడ నెల కొన్న పరిస్థితులనుచూసి చలించి పోయారు.

ఆశ్రమంలో ఓ మహిళ చేతులను కట్టేసి ఉంచగా.. మరికొందరు పురుషుల ను బేస్మెంట్ గదుల్లో నిర్బంధించినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా కొందరు పురుషులకు దుస్తులు కూడా సరిగ్గా లేవు. పలువురు మహిళలు కూడా దాదాపు అదే స్థితిలో ఉండటం గమ నార్హం. ఇదే విషయంపై అక్కడున్న నిర్వా హకుడిని ప్రశ్నించగా సరైన సమాధానం రాలేదు. చివరకు ఆశ్రమానికి ఎటువంటి అనుమతులు లేవని తెలిసింది. ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండానే గత 30ఏళ్ల నుంచి ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఈ ఆశ్రమాన్ని సంబంధిత అధికారులు సహా యంతో సీజ్ చేస్తున్నట్టు మహిళా కమిషన్ సభ్యులు వెల్లడించారు. ఇక్కడున్న వారంద రినీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వృద్ధా శ్రమానికి తరలిస్తామన్నారు. మరోవైపు.. ఈ ఆశ్రమంలో చేరిన ఒక్కో వ్యక్తినుంచి నిర్వాహకులు రూ.2.5లక్షలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నెలవారీ ఖర్చులు అదనం. అంతేకాదు ఇక్కడ చేరేవారిలో ఎక్కువమంది నోయిడాకు చెందిన ఉన్నత కుంటుంబాల తల్లిదండ్రులేనని పలు కథనాలు వెల్లడిస్తున్నాయి.

# ఇరాన్‌కు భారీ ఆర్థిక సాయం

## 2.5 లక్షల కోట్ల ప్రతిపాదనను పరిశీలిస్తున్న అమెరికా

పౌరుల అవసరాల కోసం అణు విద్యుదుత్పత్తి చేసేందుకు ఇరాన్‌కు సహకరించే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యవర్గం పరిశీలిస్తోంది. దీనికింద టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేసేలా ప్రతిపాదన ఉన్నట్టు సీఎన్ఎన్ పత్రిక కథనంలో పేర్కొంది. టెహ్రాన్‌ను ఎలాగైనా చర్చలకు టేబుల్‌పైకి తీసుకువచ్చేలా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఇరాన్ లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిన మర్నాడు ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, గల్ఫ్ దేశాల ప్రతినిధులతోను శ్వేతసౌధంలో కొన్ని గంటలపాటు సమావేశమయ్యారు. అదే సమయంలో కొందరు అమెరికా, పశ్చిమాసియా ప్రతినిధులు ఇరాన్‌కు చెందిన కీలక నాయకులతో ఫోన్‌లో మాట్లాడినట్టు తెలుస్తోంది. కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఈ చర్చలు కొనసాగుతున్నట్టు సీఎన్ఎన్ వెల్లడించింది. కాకపోతే ఇరాన్ అణుశుద్ధి చేపట్టకూడదన్న తమ విధానంలో మాత్రం ఎటువంటి రాజీ పడకూడదని అమెరికా భావిస్తోంది. ప్రాథమికంగా పౌర అణు కార్యక్రమానికి 20 నుంచి 30 బిలియన్ డాలర్లు ఖర్చు కావచ్చని అంచనాకు వచ్చింది.

అరబ్ భాగస్వాములు కూడా ఈ ఖర్చులో కొంత పంచుకోవాలని అమెరికా ఆశిస్తోంది. కొన్నాళ్ల క్రితం ఇరాన్-అమెరికా మధ్య చర్చల్లో కూడా పౌర అణు విద్యుత్కేంద్రాల ఏర్పాటు అంశం ప్రస్తావనకు వచ్చింది. ఆంక్షల తొలగింపుతోపాటు, వివిధ బ్యాంకుల్లో అమెరికా స్తంభింపజేసిన 6 బిలియన్ డాలర్లను వినియోగించుకొనే అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన వచ్చింది. మరోవైపు ఇరాన్ మాత్రం అణుచర్చలు జరిపే ఉద్దేశం తమకు లేదని ఇప్పటికే తేల్చిచెప్పింది. ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా చేసిన దాడులు తమ అణుకేంద్రాలకు తీవ్ర నష్టం కలిగించాయని చెప్పారు. ప్రస్తుతం ఈ చర్చల కోసం ఖతార్ మధ్యవర్తిత్వం వహిస్తోందని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ వెల్లడించారు. ఇటీవల జరిగిన నాటో సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ వచ్చేవారం టెహ్రాన్‌తో చర్చలు జరుపుతానని ప్రకటించడం గమనార్హం.



---



## జిన్‌పింగ్ సన్నిహిత జనరల్‌పై వేటు

### పార్లమెంట్ ఓటింగ్‌తో మియా హువను తప్పించిన చైనా

చైనాలో అత్యంత కీలకమైన సెంట్రల్ మిలటరీ కమిషన్‌నుంచి జిన్ పింగ్ సన్నిహిత జనరల్‌ను తొలగించారు. జనరల్ మియా హువను పార్లమెంట్ ఓటింగ్ ద్వారా తప్పించారు. ఈ విషయాన్ని షిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. గతేడాది నవంబరులో ఆయన తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో దర్యాప్తు చేపట్టారు. ఆయన గతంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాజకీయ సిద్ధాంత విభాగానికి అధిపతిగా ఉన్నారు. చైనా సీనియర్ రక్షణశాఖ వెబ్‌సైట్‌లో అధికారుల పేర్ల జాబితా నుంచి మియా ఫొటో, పేరును తొలగించారు. దీంతోపాటు చైనా నేషనల్ లెజిస్లేచర్ నుంచి కూడా తీసేశారు. ఇక 14 నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి హోదానుంచి కూడా తప్పించాలని మార్చి 14 సెంట్రల్ మిలటరీ కమిషన్ నిర్ణయించింది. చైనా సైన్యంలో అవినీతిని పెకలించేందుకు జిన్‌పింగ్ చేపట్టిన చర్యలు మరోస్థాయికి వెళ్లినట్టు షిన్హువా తెలిపింది. ఇప్పటికే డజనుమంది కీలక జనరల్స్‌తోపాటు.. రక్షణ రంగంలోని పరిశ్రమలకు చెందిన ఎగ్జిక్యూటివ్‌లపై చర్యలు తీసుకొన్నారు. జిన్‌పింగ్ ఫుజియాన్ ప్రావిన్స్‌లో స్థానిక అధికారిగా పనిచేసేటప్పుడు మియా అక్కడే విధులు నిర్వహించేవారు. జిన్‌పింగ్ స్వయంగా ఆయన్ను సెంట్రల్ మిలటరీ కమిషన్‌కు తీసుకొచ్చారు. ఇక వైస్ అడ్మిరల్ లి హాంఘన్‌ను కూడా పార్లమెంటరీ డెలిగేట్ హోదా నుంచి శుక్రవారం తొలగించారు. లీ గతంలో పీఎల్ఏ నేవీకి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా విధులు నిర్వహించారు. సెంట్రల్ మిలటరీ కమిషన్‌కు చెందిన మరో కీలక నేత హీ వీడాంగ్ మార్చిలో వార్షిక పార్లమెంట్ సెషన్ ముగిసిన నాటినుంచి బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. పొలిట్ బ్యూరో, మిలటరీ సమావేశాలకు ఆయన గైర్హాజరవుతున్నారు.

---

## కనీసం ముగ్గురినైనా కనండి

### జనాభాస్థాయిలను నిలబెట్టాలంటున్న ఎలాన్ మస్క్

అధిక సంతానం పర్యావరణానికి హాని కలిగిస్తుందనే వాదనను టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ తరచూ తోసిపుచ్చుతుంటారనే విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఆయన అదేతరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. అమెరికాలో జననాల సంఖ్య తగ్గుతుండడంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు సమస్యలవల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతుందని.. దానిని నివారించాలంటే సంతానం కనగలిగేవారు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు.

ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభాస్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని పేర్కొన్న ఫార్చ్యూన్ నివేదికను ఉటంకిస్తూ.. మస్క్ ఈ పోస్టు చేశారు. నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్‌వంటి దేశాల్లో జననాల రేటు ప్రతి ఏడాదికి తగ్గుతుండడంవల్ల జనాభా క్రమంగా పడిపోతుందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. యూఎస్‌వంటి దేశాల్లో జననాల రేటు తగ్గుతుండడం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు.



#### ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు: ఐక్యరాజ్య సమితి

ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్య సమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తంచేసింది. ఇటీవల యూఎన్ ఎఫ్ పీఏ విడుదల చేసిన నివేదిక.. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేట్లు క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్టు వెల్లడించింది. పలు ఆరోగ్య సమస్యలవల్ల దాదాపు వందల మిలియన్లమంది ప్రజలు తాము కోరుకున్నంతమంది పిల్లలను కనలేకపోతున్నారని ఏజెన్సీ పేర్కొంది. సరైన భాగస్వామి దొరకకపోవడం, పిల్లలను పెంచడానికి అధిక ఖర్చులువంటి విషయాలు కూడా దీనికి కారణమవుతున్నాయని తెలిపింది. మరోవైపు సంతానోత్పత్తి రేటును తగ్గించడంలో భారత్ గణనీయమైన పురోగతిని సాధించిందని యూఎన్ ఎఫ్ పీఏ భారత ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నార్ పేర్కొన్నారు. 1970లలో దేశంలోని మహిళలు 5మందికి పైగా పిల్లలను కనేవారని.. ప్రస్తుతం ఆ సంఖ్య తగ్గిందన్నారు.

---

## ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం: ఇజ్రాయెల్

ఇటీవల ఇరాన్‌తో ఘర్షణల సమయంలో ఆ దేశ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీని హత్య చేసేందుకు తీవ్రంగా గాలించామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఖట్జ్ ప్రకటించారు. కానీ, తమకు సరైన అవకాశం లభించకపోవడంతో అందులో విఫలమైనట్టు వెల్లడించారు. ఆయన స్థానిక మీడియా ఛానెల్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఖమేనీ అజ్ఞాతంలోకి వెళ్లిపోవడంతో.. తాము హత్య ప్రణాళికను రద్దు చేసుకొన్నామని వెల్లడించారు. “ఆయన మాకు అందుబాటులోకి వస్తే.. ఆయన్ను బయటకు తెచ్చేవాళ్లం. తీవ్రంగా గాలించాం” అని ఖట్జ్ తెలిపారు. టెహ్రాన్ నాయకత్వాన్ని ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకొన్నట్టు తొలిసారి అధికారిక ధ్రువీకరణ లభించింది. ఐడీఎఫ్ దళాలు, ఇంటెలిజెన్స్ సంస్థలు గతంలో ఇరాన్ అణుసంస్థలను లక్ష్యంగా చేసుకొన్నాయి. కానీ, ఇప్పుడు తొలిసారి ఉన్నతస్థాయి నాయకుడిని హత్య చేసేందుకు యత్నించినట్టు తేలింది. హెజ్బొల్లా అధినేత నస్రుల్లా వలే సుదీర్ఘకాలం బంకర్లలోనే ఉండాలని తాము ఖమేనీకి సూచిస్తున్నామని చెప్పారు.

జూన్ 17న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా సోషల్ మీడియా ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. “ఇరాన్ సుప్రీంలీడర్ ఎక్కడ ఉన్నారో మాకు తెలుసు. ఆయన సులువైన టార్గెట్. కానీ, సురక్షితంగా ఉన్నారు. కనీసం ఇప్పటికైతే మాత్రం.. మేము ఆయన్ను చంపబోవడం లేదు” అని పేర్కొన్నారు. పాలకులను మార్చడం ఇప్పుడు తమ అజెండా కాదని వెల్లడించారు. ఇజ్రాయెల్ సంఘర్షణ మొదలైన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ నిన్న తొలిసారి స్పందించారు. ఖతార్‌లోని అమెరికా స్థావరంపై దాడి చేసి అగ్రరాజ్యాన్నీ చావు చెంపదెబ్బ కొట్టామన్నారు. ఇరాన్ ప్రజలనుద్దేశించి ఖమేనీ చేసిన ప్రసంగాన్ని ఆ దేశ ప్రభుత్వ టెలివిజన్ గురువారం ప్రసారం చేసింది. వీడియోలో 86 ఏళ్ల ఖమేనీ అలసటగా కనిపించారు. 10 నిమిషాలకు పైగా సాగిన ఈ వీడియోలో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇరాన్ సుప్రీం నేత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మళ్లీ తమపై దాడి చేసే ప్రయత్నం చేస్తే అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

---

### భార్య విడాకులిచ్చిందని..

## రైలుకే నిప్పు పెట్టాడు!

#### సియోల్‌లో తప్పిన పెను ప్రమాదం

భార్య విడాకులు ఇచ్చిందన్న కోపంతో ఓ వ్యక్తి ట్రైన్‌లో ప్రయాణిస్తూ ఆ రైలుకే నిప్పంటించాడు. దక్షిణ కొరియాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు తాజాగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. అసలేం జరిగిందంటే,సియోల్‌కు చెందిన వాన్ (67)కు ఇటీవల తన భార్యనుంచి విడాకులు మంజూరయ్యాయి. దీన్ని అతడు తట్టుకోలేకపోయాడు. ఆ బాధలో యోయినారునుంచి మాపో వెళ్తున్న సబ్వే రైలులో ప్రయాణించాడు. ఈక్రమంలో అతడు వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను తను ప్రయాణిస్తున్న రైలులోనే పోసి నిప్పంటించాడు. సముద్రగర్భంలోని టన్నెల్లో రైలు ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈక్రమంలో పెద్దఎత్తున మంటలు వ్యాపించగా.. ప్రయాణికులు భయంతో మరో బోగీలోకి పరుగులు తీశారు. సిబ్బంది అప్రమత్తమవడంతో ప్రాణనష్టం తప్పింది. దీనికి సంబంధించిన వీడియో తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇక, మంటలనుంచి వచ్చిన పొగ పీల్చడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన 22మందితో సహా నిందితుడిని కూడా రైల్వేసిబ్బంది ఆస్పత్రిలో చేర్చారు.మరో 129మందికి ఘటనా స్థలంలోనే చికిత్స నందించారు. కాగా..ఈ ఘటన కారణంగా దాదాపు 330 మిలియన్ల ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. చికిత్స అనంతరం వాన్‌ను అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.. హత్యాయత్నం తో సహా రైల్వే భద్రతాచట్టం ఉల్లంఘన వంటి అభియోగాలు అతడిపై మోపినట్లు అధికారులు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# టీమిండియా స్కెచ్..త్రీ-టూ ఫార్ములా!

- రెండో టెస్టుకు వ్యూహం
- ఎసర్ అర్ష్‌దీప్, స్పిన్నర్ కుల్దీప్ బరిలోకి?

లీడ్స్ టెస్ట్‌లో ఓటమితో నిరాశకు గురైన భారత జట్టు.. ఇంగ్లండ్‌ను దెబ్బకు దెబ్బ తీయాలని చూస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజ బ్యాటర్లు లేకపోయినా బ్యాటింగ్‌లో కుర్రాళ్లు అదరగొట్టారు. యశస్వి జైస్వాల్, శుబ్‌మన్ గిల్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్.. ఇలా బ్యాటర్లు చెలరేగి ఆడారు. అయితే జస్‌ప్రీత్ బుమ్రా నేతృత్వంలోని బౌలింగ్ దళం మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది. బౌలర్ల వైఫల్యమే జట్టును ముంచేసింది. ఈ నేపథ్యంలోనే ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్ కోసం ప్లాన్‌ను పూర్తిగా మార్చేసిందట భారత్. త్రీ-టూ ఫార్ములాతో ఆతిథ్య జట్టుకు చెక్ పెట్టాలని నిర్ణయించిందట. మరి.. టీమిండియా వ్యూహం గురించి మరింతగా తెలుసుకుందాం..

**ప్లాన్ చేంజ్..**

తొలి టెస్ట్‌లో నలుగురు పేసర్లు, ఒక స్పిన్నర్‌తో బరిలోకి దిగింది భారత్. బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్, శార్దూల్ పేస్ బాధ్యతలు పంచుకోగా.. జడేజా ఏకైక స్పిన్నర్‌గా ఆడాడు. కానీ ఈ వ్యూహం బెడిసికొట్టింది. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లతో చెలరేగిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీయలేకపోయాడు. అతడ్ని జాగ్రత్తగా ఆడిన ఇంగ్లండ్ బ్యాటర్లు.. ప్రసిద్ధ్, శార్దూల్ బౌలింగ్‌లో భారీగా పరుగులు పిండుకున్నారు. సిరాజ్, జడేజా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా వికెట్లు తీయలేకపోయారు. ప్రసిద్ధ్-శార్దూల్ బ్రేక్ త్రూలు అందించినా భారీగా పరుగులు సమర్పించుకోవడం జట్టుకు బిగ్ మైనస్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో వీళ్ల స్థానాల్లో లెఫ్టార్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్‌ను బరిలోకి దించాలని కెప్టెన్ గిల్-కోచ్ గంభీర్ భావిస్తున్నారట.

**పర్ఫెక్ట్ లాజిక్‌తో..**

తొలి టెస్ట్‌లో 45 ఓవర్లు వేసిన బుమ్రాను ఎడ్జ్‌బాస్టన్‌లో ఆడించడం అనుమానంగా మారింది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతడికి విశ్రాంతి ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే రెండో టెస్ట్‌లో బుమ్రా స్థానంలో అర్ష్‌దీప్, శార్దూల్ బెర్త్‌లో కుల్దీప్‌ను రీప్లేస్ చేయొచ్చు. దీని వల్ల ప్రసిద్ధ్ సేఫ్ అవుతాడు. తద్వారా సిరాజ్-అర్ష్‌దీప్-ప్రసిద్ధ్‌తో పేస్ అటాక్, జడేజా-కుల్దీప్‌తో స్పిన్ అటాక్‌ను రంగంలోకి దింపొచ్చు. ఒకవేళ బుమ్రాను ఆడించాలని అనుకుంటే మాత్రం ప్రసిద్ధ్ స్థానంలో అర్ష్‌దీప్‌ను, శార్దూల్ ప్లేస్‌లో కుల్దీప్‌ను బరిలోకి దించే చాన్స్ ఉంది. అప్పుడు కూడా బుమ్రా-సిరాజ్-అర్ష్‌దీప్‌తో పేస్ దళం, కుల్దీప్-జడ్డూతో స్పిన్ యూనిట్ రెడీ అవుతుంది. మొత్తానికి 3-2 (ముగ్గురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లు) ఫార్ములాను భారత్ ప్రయోగించడం ఖాయంగా కనిపిస్తోంది. బ్రేక్‌త్రూల కోసం ఏ ఒక్క బౌలర్ మీదో ఆధారపడకుండా ఉండేందుకే కుల్దీప్-అర్ష్‌దీప్‌ను రంగంలోకి దించుతున్నారని సమాచారం.

అదే సమయంలో బుమ్రా మీద ఒత్తిడి తగ్గించేందుకు ఈ విధంగా ప్లాన్ చేస్తున్నారని వినిపిస్తోంది. ఒకవైపు పేసర్లు ఒత్తిడి పెడుతుండగానే మరోవైపు నుంచి స్పిన్నర్లతో దాడి చేయించి ఇంగ్లండ్ పని పట్టాలని చూస్తున్నారట. ఈ త్రిశూల వ్యూహం విజయవంతమైతే భారత్‌కు తిరుగుండదని విశ్లేషకులు అంటున్నారు.

## రెండో టెస్ట్‌కు బుమ్రా దూరం?



*రెండో టెస్ట్ ముందు భారత జట్టుకు గట్టి ఎదురు దెబ్బ తగిలేలా ఉంది. టీమిండియా ఎంతో ఆధారపడిన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బర్మింగ్‌హామ్ టెస్ట్‌కు దూరమవుతాడన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. బర్మింగ్‌హామ్ టెస్ట్‌కు బుమ్రాకు విశ్రాంతినివ్వాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్టు సమాచారం. దీంతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్‌కు అతడు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయితే, లీడ్స్‌లో అనూహ్యంగా ఓటమిపాలైన భారత్.. పుంజుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత మాజీ ఆటగాడు రవిశాస్త్రి చెప్పాడు. బుమ్రాకు విశ్రాంతినిస్తే భారత్ 0-2తో వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించాడు. ఇంగ్లండ్ బౌలింగ్ బలహీనంగా ఉండడంతోపాటు ఆ టీమ్‌ను గాయాల బెడద వెంటాడుతోందన్నాడు. అవకాశంగా మలచుకొని భారత్ పంచ్ ఇవ్వాలని సూచించాడు. అందుకు బుమ్రా ఉండాలని అన్నాడు.*

## “నా అవసరమున్నపుడు.. వాళ్లే వస్తారు”

*రిషబ్ పంత్ టీమ్ ఇండియా తరపున ఉత్తమ టెస్ట్ క్రికెటర్‌గా గుర్తింపు పొందాడు. ఇంగ్లాండ్ లీడ్స్‌లోని హెడింగ్లే వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ అద్భుత రీతిలో సెంచరీలు సాధించాడు. ఈ ఫీట్ సాధించిన తొలి ఆసియా, మొదటి భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. బ్యాటింగ్‌లోనే కాదు, అతడి తీరులోనూ*



*ఆత్మవిశ్వాసం ఉంటుంది! అందుకే కారు ప్రమాదానికి గురై పునరాగమనం చేసిన తర్వాత కూడా ఏమాత్రం తడబాటు లేకుండా తిరిగి సత్తా చాటుతున్నాడు. పంతు తనమీద తనకున్న నమ్మకాన్ని టీమిండియా మాజీ క్రికెటర్ అజయ్ జడేజా వివరించాడు. రిషబ్ పంత్ సుమారు 18 ఏళ్ల వయసున్నప్పుడు 2015-16 సీజన్‌లో అతడిని దిల్లీ తరపున రంజీ ట్రోఫీకి సెలక్టర్లు ఎంపిక చేయలేదు. ఆ సమయంలో అజయ్ జడేజా ఢిల్లీ జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. రంజీ ట్రోఫీ జట్టులో పంత్‌కు చోటుదక్కకపోయినా, ట్రైనింగ్ సెషన్‌కు హాజరుకావాలని తాను అతడిని కోరినట్టు జడేజా వెల్లడించాడు. అయితే, పంత్ ఇచ్చిన సమాధానం తనని ఆశ్చర్యపరిచిందని చెప్పాడు. “నేను 2015లో కొన్ని రోజులు ఢిల్లీ కోచ్‌గా ఉన్నాను. సెలక్టర్లు పంత్‌ను రంజీ ట్రోఫీకి ఢిల్లీ జట్టు తరపున ఎంపిక చేయలేదు. అయినా ప్రాక్టీస్ సెషన్‌కు రమ్మని పంత్‌కు చెప్పాను. ప్రస్తుతం ఎంపిక కాకపోయినా ఫర్వాలేదు. భవిష్యత్తులో అవకాశం ఉంటుందని చెప్పా. దానికి అతడు.. “ఏం ఫర్వాలేదు. వారికి నా అవసరం పడినప్పుడు.. వారే నన్ను ఇంటినుంచి తీసుకెళ్తారు” అని సమాధానమిచ్చారు. అది విని నేను షాకయ్యా’ అని జడేజా గుర్తు చేసుకున్నాడు. తర్వాత పంత్ అనూహ్యంగా ఆ సీజన్లోనే జట్టులో అడుగు పెట్టాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే అర్థ సెంచరీ సాధించాడు.*

## వెస్టిండీస్ క్రికెటర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు

*కరీబియన్ స్టార్ పేసర్ షమర్ జోసెఫ్‌పై లైంగిక ఆరోపణలు విండీస్ క్రికెట్ బోర్డులో ప్రకంపనలు రేపుతున్నాయి. షమర్ తన ను అత్యాచారం చేశాడంటూ బెర్బైస్‌కు చెందిన ఓ యువతి పోలీ సులకు ఫిర్యాదు చేసింది. అతడు తమను లైంగికంగా వేధించా డంటూ మరో 11 మంది మహిళలు పోలీసులను ఆశ్రయించారు. షమర్ జోసెఫ్ 2023, మార్చి 3వ తేదీన ఓ యాడ్ కోసం అని తీసుకెళ్లి తన కూతుర్ని రేప్ చేశాడని బాధితురాలి తల్లి పోలీసులకు తెలిపింది. అప్పట్లో తన కుమార్తెకు 18 ఏళ్లు అని.. ఆ తర్వాత నుంచి తన ఆరోగ్యం ఆందోళనకరంగా మారిందని పేర్కొంది. పోలీసుల తీరుతో తన కూతురు ఆస్పత్రి పాలైందని బాధితురాలి తల్లి వాపోయింది. అత్యాచార ఘటనకు సంబంధించిన సమాచా రం బయటకు రాకుండా పోలీసులపై ఉన్నతాధికారులు ఒత్తిడి పెడుతున్నారని బాధితురాలి కుటుంబం ఆరోపిస్తోంది. ఈ ఘటనపై విండీస్ క్రికెట్ బోర్డు స్పందించింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు రావాల్సి ఉందని.. ఆ తర్వాత నిర్ణయం తీసుకుం టామని కరీబియన్ బోర్డు వివరణ ఇచ్చింది. కాగా, ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌తో బిజీగా ఉన్నాడు షమర్ జోసెఫ్. సిరీస్‌లోని తొలి టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన పేసర్.. రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ పడగొట్టాడు. ఇకపోతే ఈ ఏడాది ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడాడు షమర్ జోసెఫ్. 2024లో లక్నో టీమ్‌లోకి వచ్చిన ఈ పేసర్‌ను మెగా ఆక్షన్‌లో రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) కింద రూ.75 లక్షల ధరకు తిరిగి జట్టు లోకి తెచ్చుకుంది ఎల్ఎస్‌జీ.*

# సూర్యవంశీ బాదుడే బాదుడు

- ఇంగ్లండ్‌ను చితక్కొట్టాడు
- అండర్ 19 వన్డేలో భారత్ ఘనవిజయం



*భారత యువ తరంగం వైభవ్ సూర్యవంశీ మరోమారు రెచ్చి పోయాడు. ఇంగ్లండ్ టీమ్‌ను ఓ ఆటాడుకున్నాడీ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్. బౌండరీలు, సిక్సుల వర్షంలో ప్రత్యర్థి బౌలర్లను ముంచే శాడు. భారత అండర్ 19, ఇంగ్లండ్ అండర్ 19 జట్ల మధ్య శుక్రవారం జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 19 బంతుల్లోనే ఏకంగా 48 పరుగులు బాదాడు. ఇందులో 3 ఫోర్లు, 5 భారీ సిక్సులు ఉన్నాయి. సూర్యవంశీ బ్యాట్ నుంచి వచ్చిన 48 పరుగుల్లో బౌండరీలు, సిక్సుల ద్వారానే 42 పరుగులు రావడం విశేషం. అతడితో పాటు వికెట్ కీపర్ కుందూ (45 నాటౌట్), కెప్టెన్ ఆయుష్ మాత్రే (21) రాణించడంతో ఆతిథ్య జట్టు విసిరిన 174 పరుగుల లక్ష్యాన్ని 4 వికెట్లు కోల్పోయి అల వోకగా ఛేదించింది భారత్. మరో 26 ఓవర్లు ఉండగానే టార్గెట్ ను ఊది పారేసింది. వైభవ్ బ్యాటింగ్ అదిరిపోయిందని నెటి జన్స్ అంటున్నారు. అతడ్ని టీమిండియాలోకి తీసుకురావాలని.. సూర్య వంశీ జట్టుకు ప్రధాన అస్త్రంగా మారతాడని చెబుతున్నారు. మెన్ ఇన్ బ్లూకు ఇలాంటోడి అవసరం ఉందని కామెంట్స్ చేస్తు న్నారు. కాగా, ఈ ఏడాది ఐపీఎల్‌లో దుమ్మురేపాడు సూర్యవంశీ. రాజస్థా న్ రాయల్స్ తరపున బరిలోకి దిగిన ఈ బ్యాటర్.. 7 ఇన్నింగ్స్‌ల్లో 252 పరుగులు చేశాడు. ఒక మ్యాచ్‌లోనైతే 35 బంతుల్లోనే సెంచరీ బాది అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశాడు.*

# హ్యాట్రిక్ టైటిళ్లతో భారత్ చరిత్ర



- ఆసియా స్క్వాష్ డబుల్స్ చాంపియన్‌షిప్

*కౌలాలంపూర్: ఆసియా స్క్వాష్ డబుల్స్ చాంపియన్‌షిప్‌లో భారత్ మూడు టైటిళ్లతో క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. పురుషుల, మహిళల డబుల్స్‌తో పాటు మిక్స్‌డ్ విభాగంలోనూ భారత్ జయభేరి మోగించింది. పురుషుల డబుల్స్ ఫైనల్లో అభయ్ సింగ్-వెలవన్ జోడీ 9-11, 11-5, 11-5తో పాకిస్థాన్‌కు చెందిన నూర్-నాసిర్‌పై గెలిచింది. మహిళల డబుల్స్ తుది పోరులో జోష్న చినప్ప-అనాహత్ సింగ్ జంట 8-11, 11-9, 11-10తో మలేసియాకు చెందిన ఐన్నా అమానీ -జిన్ యింగ్‌పై, మిక్స్‌డ్‌లో అభయ్-అనాహత్ సింగ్ జోడీ 11-9, 11-7తో మలేసియా జంట రేచల్ అర్నాల్డ్-అమీషన్‌రాజ్ చంద్రన్‌పై విజయం సాధించాయి. దీంతో అభయ్, అనాహత్ డబుల్ టైటిల్స్ సాధించినట్టయింది.*

## మైఖేల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు

ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన హెడ్డింగ్లీ టెస్ట్‌లో భారత జట్టు ఓటమి పాలైంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ .. గౌతమ్ గంభీర్, శుభ్‌మన్ గిల్‌కు కీలక సూచనలు చేశారు. కుల్దీప్ యాదవ్‌ను మిగతా మ్యాచ్‌ల కోసం ఎంపిక చేయాలని ఆయన అన్నారు. 2015 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన జట్టులో కుల్దీప్ వికెట్ టేకర్‌గా నిలిచినట్లు గుర్తు చేశారు. ఈ టెస్ట్‌లో జట్టు చేసిన దాని కంటే ఎక్కువగా ఆడగలడని క్లార్క్ ఓ పోడ్ కాస్ట్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 'పరమ్ సుందరి'.. ఇలా!

అందాల భామ జాన్వీకపూర్ ప్రస్తుతం నార్త్, సౌత్ అంటూ తేడాలేకుండా వరుసబెట్టి సినిమాలు చేస్తోంది. ఇప్పటికే ఆమెకున్న క్రేజ్‌ను ఫిల్మ్ మేకర్స్ క్యాష్ చేసుకుంటున్నారు. ఇక టాలీవుడ్‌లో 'దేవర' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. అటు బాలీవుడ్‌లోనూ ఈ అమ్మడు హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన 'పరమ్ సుందరి' సినిమాలో నటిస్తుంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌ను ప్రస్తుతం శరవేగంగా నిర్వహిస్తున్నారు మేకర్స్. అయితే, ఈ సందర్భంగా ప్రముఖ ప్రొడక్షన్ హౌస్ మ్యాడాక్ ఆఫీస్ ముందు జాన్వీ, సిద్ధార్థ్ ఇద్దరు కూడా 'పరమ్ సుందరి' అవతారంలో మీడియా కంటికి చిక్కారు. దీంతో మీడియా వారి ఫోటోలను క్లిక్ మనిపించింది. ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## ఆమేరకు భారీ నష్టమే!



'సర్దార్ జీ 3'.. కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్న సినిమా పేరిది. ఇందులో పాక్ నటి హనియా అమిర్‌ను ఎంపిక చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దీంతో ఈ చిత్రాన్ని ఇండియాలో విడుదల చేయడం లేదని నిర్మాత గన్బిర్ సింగ్ సిద్ధు గతంలోనే ప్రకటించారు. తాజాగా దీనిపై మరోసారి స్పందించారు. ఇండియాలో విడుదల చేయలేకపోతుండడంతో దాదాపు సగం ఆదాయాన్ని కోల్పోతామని చెప్పారు. అయినప్పటికీ తాను పాకిస్థానీ ఆర్టిస్టులను సపోర్ట్ చేయనని.. భవిష్యత్తులోనూ వారితో ప్రాజెక్టు చేయనని చెప్పారు. "మా గత సినిమా 'జాట్ అండ్ జూలియట్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల చేశాం. ఇది రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లను సొంతం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన మొదటి పంజాబీ చిత్రంగానూ నిలిచింది. దానికి వచ్చిన ఆదాయంలో 40 శాతానికి పైగా ఇండియానుంచే వచ్చింది. ఆ రకంగా చూసుకుంటే ఇప్పుడు 'సర్దార్ 3'కు ఈ ఆదాయాన్ని మేం కోల్పోయినట్లే" అని తెలిపారు.

ఇక 'సర్దార్ జీ 3' చిత్రీకరణ గురించి నిర్మాత మాట్లాడుతూ.. "ఈ సినిమాలో ఎక్కువభాగం విదేశాల్లోనే చిత్రీకరించాం. 2025 ఫిబ్రవరి, మార్చి మధ్యలో దీని షూటింగును పూర్తిచేశాం. అప్పుడు ఇండియా, పాక్ మధ్య పరిస్థితులు బాగానే ఉన్నాయి. హనియా ఆమిర్‌ను ఎంపిక చేసినప్పుడు.. షూటింగ్ సమయం లోనూ అంతా సవ్యంగానే ఉంది. ఆ తర్వాతే పరిస్థితులు మారిపోయాయి. తాజా పరిణామాల కారణంగా మేం దీన్ని ఇండియాలో విడుదల చేయడం లేదు. ఎందుకంటే ప్రజల మనోభావాలను దెబ్బతీయడం మాకు ఇష్టం లేదు. మేం కూడా పహల్గాం ఘటనపై ఎంతో బాధపడ్డాం" అని చెప్పారు.

## సిద్ధార్థ్.. కంటతడి!



సిద్ధార్థ్ హీరోగా నటించిన తాజా చిత్రం '3 బీహెచ్‌కె. శ్రీ గణేశ్ దర్శకుడు. శరత్ కుమార్, దేవయాని, యోగిబాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు. గురువారం సినిమా ట్రైలర్ విడుదల చెన్నైలో జరిగింది. ఈవెంట్‌లో పాల్గొన్న సిద్ధార్థ్.. ఇండస్ట్రీలో తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రతి విషయంలో తల్లిదండ్రులు తనకెంతో సపోర్ట్‌గా నిలిచారంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. "3 బీహెచ్‌కె' చిత్రంలో నా తల్లిదండ్రులు కూడా భాగమయ్యారు. నటుడిగా నా కెరీర్ మొదలైనప్పటినుంచి ఇప్పటివరకూ ఎన్నో విభిన్నమైన చిత్రాల్లో నటించా. ఇది నా 40వ చిత్రం. ఈ విషయాన్ని నా తండ్రి సూర్యనారాయణకు చెప్పినప్పుడు ఆయన గర్వపడ్డారు. ఆయన ముఖంలో, మాటల్లో చెప్పలేనంత ఆనందం. నా తల్లిదండ్రులు నన్నెంతో నమ్మారు. ప్రతిక్షణం నాకు సపోర్ట్‌గా నిలిచారు. వాళ్ల డబ్బును నాకోసం ఖర్చు పెట్టారు. ఈ సినిమాలో ఉన్నవారంతా అద్భుతంగా నటించారు. వారి నటనను చూసి భావోద్వేగానికి గురయ్యా" అంటూ కంటతడి పెట్టుకున్నారు.

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న జయం రవి చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. "సిద్ధార్థ్ నటించిన 40వ చిత్రం ఇది కావడం విశేషం. ట్రైలర్ నచ్చింది. ఇందులోని ప్రతి పాత్ర భావోద్వేగానికి గురి చేసింది. పరిస్థితుల రీత్యా జీవితంలో తొలిసారి నేను అద్దె ఇంట్లో నివసిస్తున్నా. ఈ ట్రైలర్ చూస్తుంటే నా జీవితంలో కొన్ని సంఘటనలు గుర్తుకువస్తున్నాయి" అన్నారు. ఫ్యామిలీ డ్రామాగా సినిమా సిద్ధమైంది. అరవింద్ సచిదానందన్ రాసిన కథను ఆధారంగా చేసుకొని శ్రీ గణేశ్ దీనిని రూపొందించారు. జులై 4న సినిమా విడుదల కానుంది.

## మైసా.. విచిత్రంగా రష్మిక

'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక.. ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్టును ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకుడు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. టైటిల్ పోస్టర్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. "ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి"..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్టు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. "నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది. ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగు పెట్టని ప్రపంచం. ఇప్పటివరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే.." అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు. ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకుడు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.



## గ్లోబల్ క్లబ్‌లో కమల్, ఖురానా

భారతీయ నటులు కమల్ హాసన్, ఆయుష్మాన్ ఖురానా గ్లోబల్ క్లబ్‌లో భాగమయ్యారు. ఆస్కార్ అకాడమీలోకి వీరికి ఆహ్వానం లభించింది. ఎంతో మంది హాలీవుడ్ నటీనటులతోపాటు ఆస్కార్ ఓటింగ్ ప్రక్రియలో మన నటులు భాగమయ్యారు.



ఈ ఏడాది ఆస్కార్ అకాడమీలో చోటుపొందిన వారి జాబితాను ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ తాజాగా విడుదల చేసింది. ఇందులో నటులు కమల్ హాసన్, ఆయుష్మాన్ ఖురానాలతో పాటు దర్శకురాలు పాయల్ కపాడియా, భారతీయ ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు ఉన్నారు. ఆస్కార్కు నామినేట్ అయ్యే చిత్రాల్లో ఫైనల్ ఎంపిక ప్రక్రియలో వీరికి ఓటు వేసే అవకాశాన్ని కల్పించింది. ఈ ఏడాది కొత్తగా 534మంది సభ్యులను ఆహ్వానించినట్టు అకాడమీ తెలిపింది. ప్రతిభావంతులైన వీరికి అకాడమీలో చోటు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంది.

19 ఇతర విభాగాల్లోని నటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలను ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఆహ్వానించింది.

ఈ ఏడాది చోటు సొంతం చేసుకున్న 534మందిలో 41 శాతం మంది మహిళలున్నట్టు తెలిపింది. ఇక వచ్చే ఏడాది మార్చి 15న ఆస్కార్ వేడుక జరగనుంది. జనవరి 12 నుంచి 16 వరకూ నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది. నామినేషన్ల పరిశీలన తర్వాత తుది జాబితాను జనవరి 22న ప్రకటించనున్నారు.

## అలాచూస్తే.. ఇదే తొలి సినిమా!

"అనుకోకుండానే అప్పట్లో కథానాయికని అయ్యా. ఏ పాత్ర ఎంచుకోవాలో సరిగ్గా తెలిసేది కాదు. ఎవరూ సలహాలు ఇచ్చేవాళ్లూ లేరు. కానీ వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ ఎదిగాను. ఇప్పుడు మాత్రం నాకు సినిమా కావాలి, నేను చేయాలనుకుని పట్టుదలతో తిరిగొచ్చాను. ఆ రకంగా చూస్తే నాకు ఇదే తొలి సినిమా" అన్నారు లయ. ఒకప్పుడు కథానాయికగా పలువురు అగ్ర హీరోల సరసన నటించారీమె. నటనకి ప్రాధాన్యమున్న పాత్రల్లోనూ మెరిశారు. సుదీర్ఘ విరామం తర్వాత 'తమ్ముడు' సినిమాతో తన రెండో ఇన్నింగ్స్‌కి శ్రీకారం చుట్టారు. నితిన్ కథానాయకుడిగా.. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించిన చిత్రమిది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం జులై 4న ప్రేక్షకుల ముందుకొస్తోంది. "కథ వినగానే సినీరంగంలో నా పునః ప్రవేశానికి తగిన సినిమా ఇదేనని బలంగా నమ్మాను. ఇంత బలమైన పాత్రని నేను గతంలో ఎప్పుడూ చేయలేదు. అందుకే ఈ పాత్ర కోసం పది కిలోల బరువు పెరిగి మరీ కెమెరా ముందుకొచ్చా. గతంలో నేను చేసిన సినిమాలన్నీ ఓ చరిత్ర. దాంతో సంబంధం లేకుండా ఇప్పుడొక కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టా. అప్పట్లో నేను సినిమాకి దూరమయ్యాక అమెరికాలో స్థిరపడ్డాను. కొంతకాలం పాటు సినిమాలే చూడలేదు. చూస్తే బాధ పడాల్సి వస్తుందని (నవ్వుతూ). కథానాయికగా ఫామ్‌లో ఉన్నప్పుడే సినీ రంగానికి దూరమయ్యాను. అమెరికా వెళ్లాక ఐటీ రంగంలో స్థిరపడ్డా. మొదట దర్శకుడు కథని ఓ లైన్‌గా వినిపించారు. హైదరాబాద్‌కి వచ్చాక పూర్తి కథని చెప్పారు" అన్నారు లయ.

